## విలేకరులు కావలెను

నిత్యం ప్రచురించబడే నేటిదిన పత్రిక "సూర్య" పత్రికలో ఖమ్మం జిల్లా లో వివిధ మండలాల నుండి రూరల్ రిపోర్టర్లుగా పనిచేయుటకు ఆశక్తి కలిగిన రిపోర్టర్లు కావలెను..

వివరాలకు సంప్రదించండి.
9182039525
9010784755
9989970277

## తెలంగాణకు మొండి చెయ్యి చూపించిన బి.జే.పి కేంద్ర ప్రభుత్వం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మేడిపండు చందంగా, పక్షపాతంతో కూడుకొని ఉన్నదని తెలంగాణాకు మొండి చెయ్యి చూపించారని,

3వ పేజీలో...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం 24, జులై 2024



ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



- బాలికలకు నీళ్ల చారు, నీళ్ల మజ్జిగే దిక్కు
- అర్ధాకలితో హాస్టల్ బాలికలు
- డాక్టర్ మట్ట దయానంద్ ఆగ్రహం
- నాసిరకం ఆహారాన్ని పెడుతున్నారన్న బాలికలు
- హాస్టల్‌ని పరిశీలించిన కాంగ్రెస్ నేత మట్టా దయానంద్

# హాస్టల్ బాలికలకు ఆకలి మంటలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : బిసి వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలోని చిన్నారులకు నాసిరకం ఆహారాన్ని అందించడం తన మనసు కలిసిందని నేటి విద్యార్థులే భారతదేశ భవిష్యత్తు అని అన్నారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలోని తెలంగాణ బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను వసతి గృహాన్ని మంగళవారం డాక్టర్ దయానంద్ సందర్శించి పరిశీలించారు. హాస్టల్లోని చిన్నారులను కలుసుకొని హాస్టల్లోని భోజన సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో మెనూ ప్రకారం భోజన సదుపాయం కల్పించడం లేదని విద్యార్థునులు ఆయన కు మొరపెట్టుకున్నారు. మెనూ ప్రకారం గుడ్డు పెట్టడం లేదని ఉప్మా పులిహోర చారు, సాంబారు, కూరలు నాసిరకంగా ఉన్నాయని పరిస్థితిని వివరించారు. చికెన్ టైం టేబుల్ ప్రకారం పెట్టడం లేదని మధ్యాహ్న భోజనం కూడా ఆలస్యంగా అందిస్తున్నారని మజ్జిగ నీళ్లు లాగా ఉన్నాయని విద్యార్థునులు వాపోయారు.

2లో...



## మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలి

### కలెక్టర్ ముజమ్మి ల్ ఖాన్

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ : మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టర్, ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలోని నాలెడ్జి సెంటర్ లో ఇందిరా మహిళా డైరీపై నిర్వహించిన సదస్సులో పాల్గొని, మహిళా సమైక్య సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రారంభించే వ్యాపారంపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు.

2లో...



## కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కల బెడద

2లో...

- చిన్నారుల ప్రాణాలకు ముప్పు
- వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలు తో ప్రజల ఆరోగ్యలపై దెబ్బ
- కార్పొరేషన్ పరిధిలో పరిష్కరించాలని కార్పొరేషన్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కి ప్రగశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో వినతి

## లహరి బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం సూర్య మేజర్ న్యూస్ : మంగళవారం భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ లో నూతనంగా ప్రారంభమైన లహరి ఏపీ స్లీపర్ అండ్ సిట్టర్ బస్సును ప్రారంభించడానికి విచ్చేసిన ముఖ్య అతిథి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని డిపో మేనేజర్ శాలువాతో సత్కరించారు... అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా బస్సు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ బస్సు సేవలు భద్రాచలం టు బిహెచ్ఇయల్ వరకు కొనసాగుతాయని తెలియజేశారు. ప్రయాణికులు వినియోగించుకోవాల్సిందిగా కోరారు... ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్,కొండశెట్టి కృష్ణమూర్తి, ఎండి నవాబ్, నర్రా రాము, అరికెల తిరుపతిరావు, భీమవరపు వెంకటరెడ్డి, కడియం రామాచారి, పుల్లగిరి నాగేంద్ర , ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రంగంలోకి దిగిన చైనా ఇంజినీర్ల బృందం

సూర్య ప్రతినిధి ఖమ్మం : సీతారామ ప్రాజెక్ట్ ఆపరేషన్స్ కొరకు రంగంలోకి చైనా ఇంజనీర్ల బృందం వచ్చింది బుధవారం పంప్ హౌస్ 2 పూసుగూడెం వద్ద మోటార్లను ట్రయల్ రన్ కు సిద్ధం చేస్తున్న చైనా ఇంజనీర్ల బృందం. సీతారామ ప్రాజెక్టు మెయిన్ కెనాల్ పనులు జూలై 30వ తేదీ వరకు పూర్తి చేసి ఏన్కూర్ కెనాల్(18L) ద్వార సాగు నీరు సరఫరా చేయుటకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

2వ పేజీలో...

# హాస్టల్ బాలికలకు ఆకలి మంటలు







మొదటి పేజీ తరువాయి

చిన్నారులు ఆవేదనను తెలుసుకున్న వెంటనే హాస్టల్ వంట గదినిపరిశీలించారు. నాణ్యత లేని కూరగాయలు, వంట సరుకులు ఆయనకు దర్శనమిచ్చాయి. హాస్టల్ అద్వాన పరిస్థితిని కల్లారా చూసిన ఆయన మెస్ కాంట్రాక్టర్ కి ఫోన్ చేసి వివరణ అడిగారు. నాణ్యత లేని ఆహారం చిన్నారులకు అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరికి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానాన్ని ఎంతో ప్రతిష్టాత్మక తీసుకుందని అన్నారు. పాఠశాలల విద్యా ఆహారం భద్రత విషయాల్లో ప్రభుత్వం అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని కాంట్రాక్టర్ల నిర్లక్ష్య వైఖరితో స్వలాభం కోసం చిన్నారులకు ఆకలిని మిగిలిస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చి తెచ్చే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు చిన్నారుల పరిస్థితి కి తన మనసు కలిసి వేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం లంకపల్లి గ్రామంలో వరి నాట్లు వేస్తున్న మహిళలు కూలీలను కలుసుకొని వారి ఆర్థిక పరిస్థితులను, రోజువారి వేతన, కుటుంబ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలి. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



మొదటి పేజీ తరువాయి

వ్యాపారం ఎక్కువ కాలం కొనసాగేలా సమిష్టి సహకారంతో ముందుకు సాగాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులచే పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టి, విజయవంతంగా పూర్తి చేసుకుంటున్నామన్నారు. 85 శాతం పనులు పూర్తయ్యాయని, మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేసి జిల్లాకు మంచిపేరు తేవాలన్నారు. మహిళా సంఘాలచే మహిళా శక్తి కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసి, పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ ల తయారుచేసుకున్నామన్నారు. మహిళల కోసం మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ పథకాల కార్యాచరణ చేపట్టామన్నారు. మహిళలు వ్యాపారాన్ని ప్రారంభించే ముందు, ఉత్పత్తి అయ్యే వస్తువుకు సంబంధించి డిమాండ్, మార్కెటింగ్ కు సంబంధించి కార్యాచరణపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. మహిళా సంఘాలన్నీ ఒకేచోట ఒకే విధమైన వ్యాపారాలను నిర్వహించడం కాకుండా, ఆయా ప్రదేశాల డిమాండ్, మార్కెటింగ్ పరిస్థితులకు అనుగుణంగా వ్యాపారాలను ప్రారంభించాలన్నారు. వ్యాపారాన్ని సమిష్టిగా నిర్వహించడమే కాకుండా, వ్యాపార వృద్ధి కూడా సంపూర్ణ సహకారంతో, పరస్పర అవగాహనతో, ఎలాంటి అపోహలకు తావులేకుండా చేపట్టినప్పుడే అద్భుతమైన విజయాన్ని చవిచూడగల్గుతామన్నారు. స్వయం సహాయక సంఘాలచే చేపట్టిన వ్యాపారాలు అనుకున్న విజయాలు సాధించినప్పటికి, కొంతకాలానికి వ్యాపారం మానేస్తారని, కొంతకాలం నడిపించామా, తర్వాత మూసివేసాం అన్న చందంగా కాకుండా మంచి నాణ్యతతో, డిమాండ్ కు తగ్గ సరఫరా అందిస్తూ, వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొని, వ్యాపారాన్ని దినదిన అభివృద్ధి చేసుకోవాలన్నారు. వ్యాపారాన్ని ఎక్కడ ప్రారంభించాలనుకున్న మన సామర్థ్యం, తోటివారి సహకారం, నిజాయితీ గురించి స్పష్టమైన అవగాహన పొందాలన్నారు. వ్యాపారాన్ని సునాయాసంగా లాభసాటిగా మార్చుకోగలిగే ధీమాతో, మహిళా సంఘాలన్నీ సమన్వయంతో ఆదర్శంగా ముందుకు సాగాలన్నారు. మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో మీ సేవా కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీలు, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటు, బ్యూటీ పార్లర్ ల ఏర్పాటు తదితర అన్నిరకాల ఉపాధికల్పనకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించడంతో పాటు రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన తెలిపారు. డిమాండ్ ప్రాతిపదికన యూనిట్లు ఎంచుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మహిళలతో అభిప్రాయాలు, వారి అనుభవం, ఆలోచనలను కలెక్టర్ పంచుకున్నారు. అంతకుముందు కలెక్టర్ మీనవోలు గ్రామంలో మిల్క్ డైరీ నడుపుతున్న కేంద్ర నిర్వాహకులు మహబూబ్ తో ముచ్చటించారు. డైరీ వ్యాపారం నిర్వహణ, లాభనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. డైరీ వ్యాపారానికి అనువైన పరిస్థితి గురించి, అభివృద్ధి గురించి ఆరా తీశారు. నాలెడ్జి కేంద్రం వద్ద మొక్కలు నాటారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఎర్రుపాలెం లో ప్రస్తుతం నడుస్తున్న చిల్లింగ్ కేంద్రాన్ని భవనంలోకి మార్చుడానికి, మిల్క్ సీలింగ్ సెంటర్ ఏర్పాటుకు అనుకులతను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్, డీఎల్డివో కె.కిషోర్, అడిషనల్ డిఆర్డీవో మహ్మద్ నూరుద్దీన్, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషాశారద, ఎంపిడిఓ సురేందర్, ఖమ్మం విజయ డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, గౌతమి జిల్లా సమైక్య అధ్యక్షురాలు టి. సుహాసిని, ఇందిరా డైరీ అధ్యక్షురాలు అన్నపూర్ణ, డిపిఎం, ఏపీఎంలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రంగంలోకి దిగిన చైనా ఇంజినీర్ల బృందం

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే సీతారామ ప్రాజెక్టు నందు 3 పంపుహౌస్ నిర్మాణాలు పూర్తి చేశామని, అందులో బిజీ కొత్తూరు వద్ద గల మొదటి పంపుహౌస్ నందు మోటార్ ట్రయల్ రన్ తేది 27.06.2024 నాడు విజయవంతంగా పూర్తిచేశామని. అలాగే పూసులగూడెం వద్ద గల 2వ పంపుహౌస్ లోని పంపులను జూలై 30వ తేదీన కమలాపురం వద్ద గల 3వ పంపుహౌస్ లోని పంపులను ఆగస్టు 9వ తేదీన ట్రయల్ రన్ చేసేలా పనులు కొనసాగుతున్నాయని తెలియజేశారు. అయితే 18 ఎల్ డిస్ట్రిబ్యూటరి కెనాల్ వద్ద జిఐటిఎల్ వారి గ్యాస్ పైపులైను కాలువను దాటుతున్నదని, కాబట్టి జిఐటిఎల్ గ్యాస్ పైపులైను క్రాసింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ తో పాటు ఆంధ్రప్రదేశ్ గుజరాత్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీలను కోరినట్లు మంత్రి తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ కు సంబంధించి నిర్మాణ పనులు చేపట్టిన గుత్తేదారులు, ఉపగుత్తేదారులు చైనాకు చెందిన సాంకేతిక సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం చెల్లింపులు చెయ్యకపోవడం వలన గత రెండు సంవత్సరాలలో ఒక్కసారి కూడా సందర్శన చేయలేదు. దానితో మంత్రి విషయాన్ని సెక్రటరీ ఇరిగేషన్ రాహుల్ బొజ్జా ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ ఢిల్లీ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉత్పల్ కు విదేశి మంత్రిత్వ శాఖకు, చైనా సాంకేతిక బృందానికి వీసా మంజూరి కోసం ఇరు దేశాలకు చెందిన ఎంబసి అధికారులతో రెండు నెలల నుండి నిరంతరం సమన్వయం చేసుకుంటు వారికి వీసా అనుమతులు ఇప్పించేలా చేయడంలో, ఇప్పటికి ఆ బృందాలు ప్రాజెక్ట్ కు వచ్చి ప్రత్యక్షముగా పర్యవేక్షిస్తున్నారు. అనుకున్న ప్రకారం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో పంపుహౌస్ లతో పాటు, వైరా లింక్ కెనాల్ పనులు త్వరితతిన పూర్తి చేసి ఈ వానాకాలంలో వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు లిఫ్ట్ చేసి సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పనులు త్వరగా పూర్తయ్యేలా నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి కి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలియజేశారు. ఆగస్టు మాసంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా దీనిని ఆరంభించేందుకు నిర్విరామంగా కృషిచేస్తున్నామన్నారు. అదేవిధంగా చైనా సాంకేతిక నిపుణులు బృందం వీసాల కోసం కృషి చేసిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ఇతర అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కల బెడదా



ఖమ్మం, (సూర్య బ్యూరో ): దిన దినం అభివృద్ధి చెందుతున్న ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కలు బెడద పసిపిల్లలు స్కూల్ కి వెళ్లే పిల్లలు కు ప్రమాదం పొంచి ఉన్నది. ఇప్పటికే వివిధ నగరాలలో పసిపిల్లలను స్కూల్ పిల్లలను పట్టి పీక్కు తింటున్న వీడియోలు వార్తలు వైరల్ అవుతున్నాయి ఖమ్మం మున్సిపల్ పరిధిలో కూడా వీధి కుక్కల బెడద తో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వీధి కుక్కలను పట్టించి పసిపిల్లలకు ప్రమాదం లేకుండా చూడాలని, ఖమ్మం మున్సిపల్ కార్యాలయం పక్కనుండి కొత్త బస్టాండ్ కు వెళ్లే దారి, బిఆర్ఎస్ కార్యాలయం ఎదురుగా దారి, గ్రామపంచాయతీ కార్యాలయం టు రామాలయం కు వెళ్లే దారి వీధిలైట్లు లేక నైట్ ప్రయాణం చేస్తే ప్రయాణికులు మరి ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి బ్యాచి, ఈ వీధి లైట్లు లేని దారుల వెంట అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా ఉన్నాయి కావున వీధిలైట్లు ఏర్పాటు చేసి నైట్ 10 గంటలనుండి రెండు మూడు గంటల వరకు ప్రత్యేక పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని,కొత్త బస్టాండ్ చుట్టుపక్కల పారిశుద్ధ్య వ్యర్థాలతో కంపు కొడుతుందని ఆ వ్యర్థాలను తొలగించి ప్రజల ఆరోగ్యలని కాపాడాలని, ఆ వినతిపత్రం లో కోరారు.ఈ కార్యక్రమం లో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జాటోత్ ప్రేమ్ సింగ్, నాయకులు సురేష్,భరత్,రవీందర్,అశోక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వి యం బంజర్ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలోని తుమ్మలపల్లి, కుప్పెనకుంట, గుట్టపాడు, మర్లకుంట, చింతగూడెం, కొత్త కారాయిగూడెం యుపియస్ ప్రైమరీ స్కూల్ నందు విద్యార్థులకు నోటు పుస్తకాలు వితరణ గా అందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్స్ లయన్ మిట్టపల్లి జనార్ధన్, లయన్ యస్ కె అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, సెక్రటరీ లయన్ మిట్టపల్లి శ్రీధర్, ట్రెజరర్ లయన్ కారుమంచి ఆనంద్, పాస్ట్ ప్రెసిడెంట్స్ లయన్ నాళ్ళ జయరాం, లయన్ పోట్రు వెంకటేశ్వరరావు, క్లబ్ బాధ్యులు సుంకర సత్యనారాయణ, లయన్ బొగ్గారపు సుధాకరరావు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# తెలంగాణ కు మొండి చెయ్యి చూపించిన బి.జే.పి కేంద్ర ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మేడిపండు చందంగా, పక్షపాతంతో కూడుకొని ఉన్నదని తెలంగాణాకు మొండి చెయ్యి చూపించారని, గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు కర్మాగారం గురించి ఊసేలేని బడ్జెట్ ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రోడ్లు, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా, హాండ్లూమ్ పార్క్, కొత్త రైల్వే ట్రాక్కు ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా మొండి చెయ్యి చూపించారని అన్నారు.మంగళవారం కేంద్రం ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఏడవ సారి పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పక్షపాతంతో కూడుకొని ఉన్నది, తమ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం కొన్ని రాష్ట్రాలకే ఎక్కువ నిధులు కేటాయించి స్వామి భక్తిని ప్రదర్శించింది 1.48 కోట్లు విద్య నైపుణ్య అభివృద్ధికి ఏ మూలకు సరిపోవని గ్రామీణ అభివృద్ధికి కేటాయించిన నిధులు చూస్తే,2.66 లక్షల కోట్లు దేశవ్యాప్తంగా చూసినప్పుడు కేటాయింపులు తక్కువగా ఉన్నాయి.గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇప్పుడు మరలా గ్రామీణ ప్రాంత పేదలకు మూడు కోట్ల ఇల్లు కట్టిస్తామని చెప్పడం మోసపూరితమైనది వచ్చే సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయం కోటి మందితో చేపడతామని చెప్పడం వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు చూస్తే1.52 లక్షల కోట్ల మాత్రమే ఇది రైతాంగాన్ని మభ్యపెట్టే కార్యక్రమం, కోట్ల మంది విద్యార్థులు చదువుకుంటుంటే సంవత్సరానికి ఒక్క లక్ష మందికి విద్యా రుణం ఇస్తామని చెప్పడం విద్యార్థులను మోసం చేయడమే విద్యారంగానికి కేటాయించిన నిధులు అరకొర గతంలో ఇస్తామన్నా రెండు కోట్ల ఉద్యోగాలు మాటను,మరిచి కొత్త వాగ్దానాలు చేస్తున్నారు, 500 పెద్ద కంపెనీలు పెట్టి కోటి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పటం పెద్ద అబద్ధం ప్రజా సంక్షేమానికి ఖర్చు పెట్టాల్సినటువంటి నిధులు ప్రజల సామాజిక ఆర్థిక అసమానతలు పోగొట్టడానికి బదులు ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న దేవాలయాలన్నీ అభివృద్ధి చేస్తామని చెప్పటం రాజకీయం తప్ప మరొకటి కాదు 8 నెలల కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేదిగా ఉందని, ఆశ్చర్యకరంగా అప్పులు వసూలు చేయటానికి ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందనారు. అప్పులు రద్దు చేసేది వీరే బడా బడా పెద్దలకి రాయితీలిచ్చి ఆదుకునేది వీరే ప్రజలను నమ్మించడానికి ఇటువంటి ట్రిక్స్,,12 ఇండస్ట్రియల్ పార్క్ లు పెడతామని చెప్పారు. ఎక్కడో చెప్పలేదు,వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు అనుగుణంగా కేటాయింపులు లేవు కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించారు మిగతా వాటిని విస్మరించారన్నారు. తెలంగాణకు విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదు తెలంగాణ ఎడల వారికున్న వైఖరి తెలియజేస్తుందని అన్నారు.

# బదిలీ అయిన బ్యాంకు అధికారులకు సన్మానం..

ఖాతాదారులు అభిమానం

చూరగొనం అభినందనీయం..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి జూలై 23)మండల కేంద్రంలోని బదిలీ అయిన డీసీసీ బ్యాంకు అధికారులకు మంగళవారం ఖాతాదారులు సన్మానించారు. డీసీసీబీ కారేపల్లి మేనేజర్ రాంపూడి నర్సింహరావు, అసిస్టెంట్ మేనేజర్ ఓరుగంటి సుప్రియ, సూపర్‌వైజర్ కొడిరెక్కల భరత్ లు బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. బదిలీ అయిన బ్యాంకు అధికారులకు ప్రస్తుత డీసీసీ బ్యాంకు మేనేజర్ బాల రవికుమార్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ వీడ్కోలు సభలో అధికారులను శాలువలు, మెమోంటోలతో సన్మానించారు. ఈసందర్బంగా బదిలీ అయిన మేనేజర్ రాంపూడి నర్సింహరావు మాట్లాడుతూ బ్యాంకు ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను సమన్వయంతో పరిష్కరించటం ద్వారా ఎలాంటి ఇబ్బందులు రాలేదన్నారు. తనకు బ్యాంకు సిబ్బంది, సొసైటీ ఉద్యోగులు మంచి సహకారం అందించారన్నారు. ప్రస్తుత మేనేజర్ బాల రవికుమార్ మాట్లాడుతూ కారేపల్లి మేనేజర్, సిబ్బంది అందరి అభిమానాలను చురగొనటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి బల్లు హనుమంతరావు, బ్యాంకు సిబ్బంది గాయత్రి, సొసైటీ సిబ్బంది ఉండం సాంబశివరావు, దమ్మాలపాటి నాగేశ్వరరావు, ముండ్ల సురేష్, ఎస్‌కె.పాషా తదితరులు పాల్గొన్నారు.

# మ్యానువల్ పహాణి రైతులకు రుణమాఫీ చేయాలి

## సొసైటీ పాలకవర్గ తీర్మానం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి జూలై 23)పట్టా బుక్ సంబంధం లేకుండా మ్యానువల్ పహాణి, ఈ సేవా పహాణీలపై రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ2024 పథకం వర్తింప చేయాలని కారేపల్లి సహకార సంఘం పాలక వర్గం తీర్మానం చేసింది. మంగళవారం సొసైటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘంలో రుణాలు పొందిన రైతులు 3790 మందికి రూ. 19.27 కోట్లకు రుణమాఫీ కోసం ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. వీరిలోరూ.లక్ష లోపు రుణాలు ఉండి, భూమి పట్టా పాస్ బుక్ ఉన్న 668 మంది రైతు కుటుంబాలకు రూ.2.06 కోట్లు మాఫీ జరిగిందని వాటిని వారి రుణా ఖాతాలలో జమ చేయటం జరిగిందన్నారు. భూమి పట్టా పాస్ లేక పోవటంతో కారేపల్లి సొసైటీలో రూ.లక్ష లోపుఉన్న రైతులు 870 మందికి 1.90 కోట్లు రుణమాఫీ ఆగిపోయిందన్నారు. వీరికి రుణమాఫీ చేయాలని కోరుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ద్వారా ప్రభుత్వానికి నివేధించటం జరిగిందన్నారు.సింగరేణి మండలంలో గిరిజనేతర పేదలు తరతరాలుగా భూమి సాగు చేస్తూ నివసిస్తున్నారన్నారు. గిరిజనేతర మరియు గిరిజన పేద రైతులకు సరైన చైతన్యం లేక పోవటం, ధరణి సాంకేతిక సమస్యలతో 2018 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వ చేపట్టిన భూముల అన్‌లైన్ నమోదు పక్రియలో వీరి సాగు భూములు ధరణిలో నమోదు కాలేదని తెలిపారు. అప్పటి ప్రభుత్వం స్వీకరించిన సాధాబైనామా దరఖాస్తుల స్వీకరణలో సైతం పట్టాకాని రైతులు దరఖాస్తులు చేసి ఉన్నారన్నారు. వీరికి రుణమాఫీలో న్యాయం జరగాలని ఆకాంక్షించారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సరట్ల రోషయ్య, దేగల ఉపేందర్, కొత్తూరి రామారావు, మధ్యాహ్నపు శ్రీనివాస్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు పాల్గొన్నారు.

# వందపడకల హాస్పిటల్వెంటనే ప్రారంభించలి

సరిపడాడాక్టర్లుసిబ్బందినినియమించాలి

అన్నిరకాలమందు

లుఅందుబాటులోఉంచాలి

ఐద్వా వైరా పట్టణ కమిటీ డిమాండ్

స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ఐద్వా సర్వే



వైరా.సూర్యమేజర్ న్యూస్: వైరా నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల హాస్పిటల్ వేంటనే ప్రారంభించాలని, ప్రజలకు అన్నిరకాల వైద్య సేవలు అందించాలని, సరిపడా డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని, అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలని ఐద్వా వైరా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మచ్చా మణి, గుడిమెట్ల రజిత డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు సర్వే చేశారు. డాక్టర్ తాతా ఉదయభాను, ఆయుష్ డాక్టర్ డి.జ్ఞానలత, సిబ్బంది, పేషెంట్లు తో మాట్లాడి హాస్పిటల్ లో అందిస్తున్న వైద్య సేవలు, వైద్య పరీక్షలు, సౌకర్యాలు, మందుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా మచ్చా మణి, గుడిమెట్ల రజిత మాట్లాడుతూ హాస్పిటల్ లో ఇద్దరు డాక్టర్లు, 35 మంది స్టాఫ్ పనిచేస్తున్నారని, విరిలో మహిళా సిబ్బంది 30 మంది ఉన్నారని తెలిపారు. వర్షాకాలంలో హాస్పిటల్లో మందుల కోరత ఎక్కువగా ఉందని, సీజనల్ వ్యాదులు, విషజ్వరాలకు కావాల్సిన అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. మహిళా సిబ్బందికి బాత్ రూమ్స్ కూడా సక్రమంగా లేవని వెంటనే బాత్ రూమ్స్ ఎర్పాటు చేయాలని, హాస్పిటల్ కు వాచ్ మెన్ లేదని వేంటనే వాచ్ మెన్ ను నియమించాలని, 4 గురు చేయాల్సిన పనిని 30 సంవంత్సరాల నుండి ఒక మహిళా సిబ్బందితో చేయిస్తున్నారని, వెంటనే ఎమ్.ఎమ్ పోస్ట్ ను నియమించాలని, ఆశా వర్కర్లకు ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలని, టి.బి కేసులను చూసినప్పుడు, ఓ.టిలు చేసినప్పుడు అధనపు జీతం ఇవ్వాలని, ఆశా వర్కర్లకు భీమా సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నర్సింగ్ సూపర్ డెంట్ బి.సునీత, హేడ్ నర్సులు ఏ.రాధ, కృష్ణకుమారి, కే.ఏమిలియా మేరి, ఆశావర్కర్లు మహేశ్వరి, రేణుక, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోలేరో వాహనాన్ని ఢీకొట్టిన ఆర్టీసీ బస్

ఒకరు మృతి



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) : ముందు వెళుతున్న వాహనాన్ని అధికమించబోయిన ఆర్టీసీ బస్ కూరకాయల లోడుతో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని భద్రాచలం వెళ్లే ఆర్టీసీ బస్ ఢీ కొట్టిన సంఘటన మండలపరిషత్ కార్యాలయం సమీపంలో మంగళవారం తెల్లవారుజామున జరిగింది...ఎస్సై శంకర్ రావు,ప్రత్యేక సాక్షులు తెలిపిన వివరాలప్రకారం..మాధిరకు చెందిన గోరిట్ల.వెంకటేష్ అనే డ్రైవర్ ఖమ్మం నుండి తన బొలెరో వాహనంలో కూరకాయల లోడ్ తో మధిర వెళ్లున్నాడు.స్థానిక మండల పరిష్యత్ కార్యాలయ సమీపం వరకు రాగానే ఖమ్మం నుండి భద్రాచలం ఆర్టీసీ బస్ ముందున్న బొలెరో వాహనాన్ని అధికమించబోయి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో పక్కకు వచ్చిన బస్ ముందున్న బొలెరో వాహనాన్నికి తగిలటంతో అదుపుతప్పిన బొలెరో రోడ్డు పక్కకు రెండు పాల్టీలు కొట్టి కిందపడినట్లు తెలిపారు.ఈ ప్రమాదంలో డ్రైవర్ తోపాటు జీలుగులమడుగు గ్రామానికి చెందిన కూరకాయల వ్యాపారి ఎర్రబోలు.ధర్మారావు (51)పై బొలెరో వాహనం కిందపడటంతో గాయలై అక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి భార్య కృష్ణకుమారి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మృతుని భార్య పిర్యాదుమేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టార్ నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ రావు తెలిపారు.

# బాలస్వామికి ఎస్సైగా పదోన్నతి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో గత రెండు సంవత్సరాలుగా ఎఎస్సై గా విధులు నిర్వర్తిస్తున్న దారెల్లి బాలస్వామి ఎస్సైగా పదోన్నతి పొందారు. త్వరలో పదోన్నతిపై ఎస్సైగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వెళ్ళనున్నట్లు అయన తెలిపారు. గత 41 సంవత్సరాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ పదోన్నతులతో విధులు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్సైగా పదోన్నతి పొందిన బాలస్వామికి స్థానిక ఎస్సై మధుబాబు, పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పని చేస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. పోలీసు శాఖలో మరిన్ని ఉత్తమ సేవలు అందించాలన్నారు.

# కొత్త నేర చట్టాలను సరించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి వినతి పత్రం



ఖమ్మం సూర్య ప్రతినిధి : కొత్త నేర చట్టాలలో కొన్ని సెక్షనల లో స్వల్ప సవరణలు చేయాల్సిన ఆవశ్యకత వుందని దిలీప్ తాళ్లూరి మరియు ఖమ్మం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ రావు కేంద్ర హెూం సహాయక శాఖా మంత్రికి వివరించారు. నేర చట్టాలతో పాటు సెంట్రల్ నోటరీ పబ్లిక్ అపాయింట్మెంట్స్ , అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లుని కూడా ప్రవేశ పెట్టాలని వినతి పత్రం ద్వారా విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ ,సంక్రాంతి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసర ప్రాంతాలు శుభ్రంగాఉంచుకోవాలి

**కౌన్సిలర్ మాదినేనిసునీత**



**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మరియు మున్సిపల్ కమిషనర్ వేణు ఆధ్వర్యంలో మంగళవారం డ్రై డే కార్యక్రమాన్ని ఐదో వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు బారిన పడకుండా మన పరిసర ప్రాంతాలని శుభ్రంగా ఉంచుకొని మన ఇళ్లల్లో ఉన్న పాత కూలర్లు మరియు ట్యూబులు లో మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి మన పరిసర ప్రాంతాల్లో చెత్త వేయకుండా మనమే జాగ్రత్త వహించాలని ఖాళీ స్థలాలు మురికి నీరు ఉండకుండా చూడాలని డెంగ్యూ మరియు మలేరియా బారిన పడకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. కాలిప్లాట్ లో ఉన్న ముళ్ళకంచులు చెత్త చెదలు తొలగించాలని యాజమాన్యులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ సైదులు ఐదో వార్డు జవాన్ శ్రీను ఆర్పీ నాగమణి ఆశా వర్కర్ రేణుక మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

# వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

**కేంద్ర బడ్జెట్ పై హర్షం వక్తం చేసిన బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన రూ.48.21 లక్షల కోట్ల బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యంగా ఉందని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ ప్రజాభీష్టం గా ఉందన్నారు. నిరుద్యోగులు, రైతులు, గ్రామీణ అభివృద్ధికి పెద్ద పీట వేశారని తెలిపారు. కోటి మంది యువతకు ఉద్యోగ కల్పన దిశగా రూ.1.48 లక్షల కోట్లు కేటాయించిందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధాన మంత్రి అన్నయోజన పథకం ను మరో ఐదేళ్లు పొడిగిస్తూ వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లను ప్రవేశ పెట్టడం గర్వకారణం అన్నారు. కొత్త పన్ను విధానంలో మార్పు తీసుకొస్తూ, సామాన్య, మధ్యతరగతి ప్రజలు బంగారాన్ని కొనుగోలు చేసుకునే విధంగా కేంద్రం ఊరట కల్పించిందన్నారు. క్యాన్సర్ ట్రీట్మెంట్ లో ఉపయోగించే మూడు రకాల మందులకు కస్టమ్ డ్యూటీని మినహాయించడం హర్షణీయం అన్నారు. ఏడవసారి ఆర్థిక బడ్జెట్ ను ప్రవేశపెట్టి నిర్మలా సీతారామన్ రికార్డ్ సృష్టించారని తెలిపారు. మహిళలు, బాలికల అభివృద్దే లక్ష్యంగా పథకాల పెంపుకు 3లక్షల కోట్లు కేటాయించినట్లు గల్లా సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణంకు అదనంగా 3 కోట్లు కేటాయించడం అభినందనీయం అన్నారు. కేంద్ర బడ్జెట్ 9 ప్రధాన రంగాలపై మొగ్గు చూపుతూ ప్రవేశ పెట్టడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్





**ఖమ్మం, (సూర్య బ్యూరో):** మంగళవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తిరుమలాయపాలెం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసు కున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యాలయం లోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

# రక్తదాన శిబిరం విజయవంతం

**లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ మరియు రైట్ పాత్ హ్యుమానిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీ.ఐ మధు..**




**మధిర, సూర్య మేజర్ న్యూస్:** లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్ మరియు రైట్ పాత్ హ్యూమానిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ హాస్పటల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది ఈ శిబిరాన్ని మధిర సిఐ మధు చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ, యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. మధిర సిహెచ్సి వైద్యులు డా. అనిల్ మాట్లాడుతూ ప్రతి 90 రోజులకి ఒకసారి ఆరోగ్యవంతులు అందరూ విరివిగా రక్తదానం చేయచ్చని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, పాటిబండ్ల సత్యం బాబు చేతుల మీదుగా రక్తదాతలకి పండ్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ ఫైమున్ చేతుల మీదుగా రక్తదాతలకు సర్టిఫికెట్స్ అందజేశారు ,ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సభ్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ప్రభుత్వ రక్త నిధి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఎహెరా చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బేబీమూన్‌లో స్పెల్ బీ పోటీలు




ఖమ్మం నగరంలోని స్థానిక బేబీమూన్ డే స్కూల్ లో సోమవారం రెండు మూడు నాలుగు మరియు ఐదు తరగతుల విద్యార్థులకు ఫ్రీ రౌండ్ సెమీ ఫైనల్ పద్ధతుల్లో స్పెల్ బీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ "ప్రతి తరగతి గదిలో రేపటి కొత్తతరం నిర్మాణం అవుతుందని "నమ్ముతున్నాం అందుకు తగినట్లుగా ప్రాథమిక స్థాయినుంచే విద్యార్థులు తమ భాషా నైపుణ్యాలను సాహిత్య విశేషాలను భావవ్యక్తీకరణ చక్కని ఉచ్చారణ లేఖన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఈలాంటి భాషా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఉద్బోధించారు. ఈ నాటి పోటీ ప్రపంచంలో యాభై వసంతాలు అలుపెరగని తమ సుదీర్ఘ విద్యా ప్రయాణంలో ఎక్కడా రాజీ పడకుండా మారిన ఆధునిక విద్యా పద్ధతుల్లో బోధన చేస్తూ " విత్ ఇంగ్లీష్ యూ ఆర్ గ్లోబల్ వితౌట్ ఇంగ్లీష్ యూ ఆర్ లోకల్" అన్న చందాన విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞావంతులుగా విశ్వ విజేతలుగా స్పోకెన్ స్టాండర్సు ప్లేవే మెథడ్ పద్ధతుల్లో ప్రపంచ విజ్ఞానం అందిపుచ్చుకునేలా తర్ఫీదు నిస్తున్నాం అని అన్నారు. ఇటువంటి భాషా నైపుణ్యాల కార్యక్రామాలు నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో వ్యక్తీకరణ చదవడం రాయడం లేఖారచన భాషణము మెరుగైన భావ ప్రకటన మొదలైన నైపుణ్యాలు అలవడతాయి అని అన్నారు రానున్న రోజుల్లో పాఠశాలలో నిర్వహించ బోయే ఐఐటి ఫౌండేషన్ క్విజ్ పోటీలకు విద్యార్థులందరూ సంసిద్దులుగా ఉండాలని పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ ఉద్ఘాటించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. ఆనాటి కార్యక్రమానికి యాజమాన్యం బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థులకు బుక్స్ పంపిణీ





**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా లయన్స్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ లయన్ చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులు వైరాలోని రెండోవ వార్డులో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న కీర్తన నాలుగో తరగతి చదువుతున్న శ్యామల ధార్మిక . విద్యార్థినీ లను దత్తత తీసుకున్నారు. అందులో భాగంగా మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిల్లలకు బుక్స్ పెన్నులు అందించారు. 45 మంది పిల్లలకు స్నాక్స్ నుఅందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకోవడంలో లయన్స్ సభ్యులందరూ ముందుకు రావాలని వారి చదువులకు తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో సెక్రటరీ అబ్బుర్ రమేష్ నూకల శ్రీనివాసరావు చెరుకూరి శ్రీనివాసరావు హనుమాయమ్మ తాటికొండ రాము ఏడు నూతల బుచ్చి రామారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయుని. ఉపాధ్యాయులు. విద్యార్థిని. విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

**మధిర మున్సిపల్ చైర్పర్సన్ మరియు కమిషనర్**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** వర్షాకాలం దృశ్య సీజన వ్యాధుల బారిన పడకుండా మధిర మున్సిపల్ కార్మికులకు స్థానిక








మునిసిపల్ కార్యాలయం లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ అహమద్ సఫి ఉల్లా ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం లో ఉచితంగా రక్త పరీక్షలు చేసి , మాత్రలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ....మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య శాఖ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వరదల పరిస్థితులపై మండల కేంద్రంలో సమీక్షా సమావేశం



పినపాక సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్త గూడెం జిల్లా, పిన పాక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యం నందు తహసిల్దార్ తోట సూర్యనారాయణ అధ్యక్షతన మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో వరద పరిస్థితి, ప్రభావిత గ్రామాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. గోదావరి 50 అడుగులు దాటి ప్రవహిస్తున్న నేపథ్యంలో పినపాక మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో పరిస్థితులని స్థానిక సెక్రటరీల సహాయంతో ఇతర అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే కార్యక్రమాలను చేపట్టడం, అదేవిధంగా పునరావాస కేంద్రాలలో ఏర్పాటు చేయవలసిన వైద్య శిబిరాలు, ఆహారం, తాగునీరు కనీస సౌకర్యాల ఏర్పాటు గురించి ఇతర శాఖల అధికారులకు పలు సూచ నలను ఇవ్వడం జరిగింది. ఈ సమీక్షా సమావేశ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ ,ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ డి ఈ రమేష్ బాబు, విద్యుత్ శాఖ ఏఈ కావ్య, ఆర్ బ్ల్యూఎస్ ఏఈ విజయ ఁకృష్ణ, ఎంఈఓ వీరస్వామి, పినపాక ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ దుర్గాభవాని, జానంపేట ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ శృతి, వివిధ పంచాయతీల సెక్రటరీలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మన చేతిలోనే

**- వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అవసరం**

**-ఎంపిడిఓ వీడివి అశోక్ కుమార్**







చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )- మంగళవారం డ్రై డే కార్యక్రమాన్ని పురస్కరించుకొని చుంచుపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలు ఆశా లు అంగన్వాడి ఐకెపి అందరూ కూడా బృందాలుగా విడిపోయి గ్రామపంచాయతీలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ భారీ వర్షాలు కురుస్తున్నందున ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

డ్రైడే కార్యక్రమాలు అనగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల లార్వా అభివృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వదులుట, గ్రామం మొత్తం బ్లీచింగ్ చల్లించుట,తీమోపాస్ పిచికారి చేయించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో అశోక్ కుమార్ ఎంపీ ఓ గుంటి సత్యనారాయణ ఈజీఎస్ ఈసీ పిల్లి నాగరాజు పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలు ఆశాలు అంగన్వాడీ ఐకెపి సిబ్బంది మరియు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రక్త పరీక్షల వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలి..

**- ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలను తనిఖీ**

**-వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన..**

**-ఎర్రగుంట పీహెచ్సీ వైద్యాధికారి కె ప్రియంక..**






అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- రక్త పరీక్షా కేంద్రాలు వ్యాధు లను గుర్తించిన తర్వాత రిజిస్టర్లో నమోదు చేయాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె ప్రియా ౦క సూచించారు. మండలంలో ఉన్న పలు ప్రైవేట్ రక్త పరీక్షా కేంద్రాలను మంగళవారం ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారి, సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్త పరీక్ష కేంద్రాల్లోని పరిసరాలను పరిశీలించి పలు రిజిస్టర్లను, పలు పరికిరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్త పరీక్ష కేంద్రాల్లో రోగుల నుండి మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ మొదలగు లక్షణాలు ఉంటే వారి వివరాలను వైద్య సిబ్బందికి తెలియపరచాలని ఆదేశిం చారు. వినియోగించిన బయో మెడికల్ కిట్లను జాగ్రత్తగా భద్రపర చుకొని వెస్ట్ పొల్యూషన్ కంట్రోల్ కి అందజేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వరం, దగ్గు, జలుబు, లక్షణాలున్న వారికి పరీక్షించి ఔషధాలను పంపిణీ చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, కలుషిత నీటి వాళ్ళ వ్యాపించే వ్యాధులు, సీజనల వ్యాధులు, డ్రై డే తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ ంలో వైద్య సిబ్బంది కృష్ణయ్య, కోటేశ్వరావు, దుర్గాభవాని, పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియా, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి

**- చందావత్ రమేష్ బాబు**



-ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని టి.యన్.యస్.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెడుతున్న బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయిం చాలని,గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐనా అధిక నిధులు కేటాయించి విద్య రంగానికి బలోపేతం చేయాలి అని అన్నారు.తెరాస ప్రభుత్వం తెలంగాణా, రాష్ట్రవిభజన హామీలను కేంద్రం నుండి సాధించలేక పోయిందని, రాష్ట్ర విభజన బిల్లు లో ప్రతి జిల్లాకు నవోదయ విద్య సంస్థ లను ఏర్పాటు చేయాలని, ఐఐటి,ఐఐఎం విద్య సంస్థలను కేంద్రం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ భారాస ప్రభుత్వం సాధించలేక పోయిందన్నారు.ఇప్పుడైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంస్థలను సాధించాలిని ఆయన స్పష్టం చేశారు.రేపటి సమాజానికి విద్యార్థులే నిర్మాతలని విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలు సహాకారం అందించాలన్నారు. కొన్ని బడులలో కనీసం మౌలిక సదుపాయాలు లేవని ముఖ్యంగా మూత్రశాలు లేక ఇబ్బంది పడుతు న్నారని, మంచినీళ్ల సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో నివేదికలు తీసుకొని విద్యార్థులకు తగిన నాయ్యం చేయాలని,ఏజెన్సీలో వున్న విద్యా వ్యవస్థపట్ల విద్యాశాఖ మంత్రి దృష్టి పెట్టాలని ప్రత్యేక ప్రణాళికను రూపొందించి మెరుగైన విద్యను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

## కార్మిక సమస్యలపై కార్మిక శాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన సిఐటియు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా ఇల్లందుకు నూత ంగా బదిలీ పై వచ్చిన శాస్త్రికి మంగళవారం సిఐటియు ప్రాంతీయ కమిటీ తరపున సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబి తాళ్లూరి కృష్ణులు శుభాకాంక్షలు తెలిపి కార్మిక సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక శాఖ ద్వారా కార్మికులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలైన వెల్ఫేర్ బోర్డు క్లైముల చెల్లింపులు జరగడం లేదన్నారు.కొత్త కార్డులు, రెన్యువల్స్ లలో ఆన్లైన్ సమస్యలు తలెత్తడం ఆన్లైన్ తంబింగ్ విధానం విధానంలో తలెత్తే సాంకేతిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఏ ఎల్ ఓ ను కోరారు. వివిధ రకాల షాపులలో పనిచేస్తున్న కార్మికులకు షాప్ అండ్ కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ ఎంప్లాయిమెంట్ లో కనీస వేతనాలు అమలు చేయడం లేదని, వాళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని ఎనిమిది గంటల పని దినం అమలు కావడం లేదని అన్నారు. గుర్తింపు కార్డులు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించకుండా పెట్రోల్ బంకు గ్యాస్ గోడౌన్లు సినిమా హాళ్ళు వివిధ రకాల షాపులలో పనిచేస్తున్న గుమాస్తాలకు,మహిళా కార్మికులకు అనేక సమస్యలు ఉన్నాయని కార్మిక శాఖ ద్వారా వాటిని పరిష్కరించి సమస్త షాపు లలో పని చేసే వారికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామ నాగరాజు, బాబు మేస్త్రి, బద్రు, సత్యనారాయణ కోరి, కూరపాటి వెంకన్న, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో మౌలిక పనులకు అంచనా వేస్తున్న పంచాయతీ రాజ్



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నెలకొన్న మౌలిక వసతులను గుర్తించి. వాటికి సంబంధించిన అంచనాలను తయారు చేసి పంపించాలని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు మంగళవారం పంచాయతీరాజ్ శాఖ ఏఈ తన్నీరు శ్రీనివాసరావు కేజీబీవీ పాఠశాలలో ఉన్న మౌలిక వసతులపై ఆరా తీశారు. ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే రహదారి పూర్తిగా బురద మయంగా మారడంతో తహశీల్దార్ కార్యాలయం నుండి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కొలతలు వేశారు. అలాగే పాఠశాలలో వర్షపు నీరు నిలువ ఉండకుండా గ్రౌండ్ లెవలింగ్ కొరకు అంచనా వ్యయం తయారు చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రహరీ గోడ పై రక్షణ చర్యలకు చేపట్టాల్సిన అంచనా వ్యయాన్ని తయారు చేసారు. ఇదే విషయంపై పిఆర్ ఏఈ నీ వివరణ కోరగా.. ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు ఈరోజు పాఠశాలను సందర్శించి పాఠశాలలను మౌలిక వసతులపై అంచనా వ్యయాన్ని తయారుచేసి ఎమ్మెల్యే కు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# బాలికుంట గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

**– సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**– మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా**





చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని బెండలపాడు గ్రామపంచాయతీ బాలికుంట గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి డ్రైడే కార్యక్రమం చేపట్టి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా సీజనల్ వ్యాధులు దరిచేరవన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాల్లో మురుగునీరు, చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, ఉండటం ద్వారా దోమలు వృద్ధి చెంది. అవి మనల్ని కుట్టడం ద్వారా విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇంటి పరిసరాలలో అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ... హెల్త్ సూపర్వైజర్ ఎస్ కె ఇమామ్, హెచ్ వి సుమతి, పద్మ, ఏఎన్ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశాలు కే రాజేశ్వరి, నాగమణి, విజయకుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే భద్రాద్రి జిల్లాను మహిళా శక్తికి ఆదర్శవంతంగా నిలపాలి

**–జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి జిల్లాను రాష్ట్రంలోనే మహిళా శక్తి కి ఆదర్శవంతంగా నిలపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి పథకంపై అవగాహన సదస్సులో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది, సెర్ప్ డిపిఎమ్ లు, పరిశ్రమల శాఖ అధికారులు, బ్యాంక్ అధికారులు లకు మహిళా శక్తి పథకం పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చెయ్యాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలుపరచాలని తెలిపారు. జిల్లాలో అటవీ సంపద పుష్కలంగా ఉన్నదని దానిని సరైన విధంగా ఉపయోగించుకొని మహిళలు అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. మహిళా సంఘాలు వారు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ పైన అవగాహన, ధైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారని తెలిపారు. మహిళా సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమలైన కూరగాయల పెంపకం, అమ్మకం, బెకరీ, బ్యూటీపార్లర్, క్రరీ పాయింట్, కొబ్బరినూనె తయారీ కేంద్రాలు , హోటల్స్ , కంప్యూటర్ కోచింగ్ సెంటర్లు తదితర చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. అలానే జిల్లాలో దొరికే ఇప్ప పువ్వు ఎన్నో పోషక విలువలకు తో కూడుకున్నదని బ్రెడ్ , బిస్కెట్స్ తయారు చేయడం ద్వారా అందరికీ పోషక ఆహారం అందించడం, మహిళలు అభివృద్ధి కూడా చెందవచ్చు అని తెలిపారు. జిల్లాలో బోడ కాకరకాయ సాగుకు అనుకూలంగా ఉంటుందని దానిని సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందటంతో పాటు ఇతర ప్రదేశాలకు ఎగుమతి కూడా చేసే అవకాశం ఉందని దానిని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. రాగి, జొన్న , కొర్రలు, సామలు తదితర పోషక విలువలు ఉన్న ఆహారానికి మంచి డిమాండ్ ఉన్నదని వీటి ద్వారా నాణ్యమైన ఆహారాన్ని తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చును తెలిపారు. సంఘాలు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమలో ఎంత ఆదాయం వస్తుంది అనే అంచనా వేసుకోవాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఏదైనా చిన్న పరిశ్రమల స్థాపనకు కావలసిన శిక్షణ కూడా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది, సెర్ప్ డిపిఎం లు, తదితరులు పాల్గొన్నారు.



# రాయల సంతాప సభ వాల్ పోస్ట్ ఆవిష్కరణ



జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) – సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ గత వారం అకాల మరణ చెం దారు. ఈనెల 28న ఖమ్మం పట్టణంలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో రాయల చంద్రశేఖర్ సంతాప సభను ఆ పార్టీ నాయకులు నిర్వహించనున్నారు.సంతాప సభ కు సంభందించిన వాల్ పోస్ట్, కరపత్రాలను పార్టీ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ లు మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రశేఖర్ సంతాప సభ కార్యక్రమంలో పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్,రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రమ,కె జి రామ్ చందర్, కెచ్చల రంగయ్య,పార్టీ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, జి వెంకటేశ్వరావు, చిన్న చంద్రన్న, ప్రభాకర్, కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సంతాప సభలో పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు రాయల సిద్దు, మంద్రాజుల కృష్ణయ్య, కల్లోజి నరేష్, వీరు తదితరులు పాల్గొన్నారు.

# కొత్వాలను సన్మానించిన కేటీపిఎస్ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ గా నియమితులైన ఉమ్మడి ఖమ్మం కొత్తగూడెం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును పాల్వంచ కేటిపిఎస్ కు చెందిన పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో డిప్లొమా ఇంజనీర్స్ కొత్వాల ను శాలువా పూల మాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ జెన్కో ప్రెసిడెంట్ వై . వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ సీతారాం రెడ్డి, నాయకులు రాధాకృష్ణ, నాగ శ్రీను, రాంచందర్, జోనల్ సెక్రటరీ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ ఆర్టీసీ బస్టాండ్‌కు పూర్వ వైభవం తీసుకొస్తాం

**– బస్టాండ్ లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం**

**– కొత్తగూడెం డిపో మేనేజర్ ఎం దేవేందర్ గౌడ్**






చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) –చంద్రుగొండ ఆర్టీసీ బస్టాండుకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తానని. ఆర్టీసీ కొత్తగూడెం డిపో మేనేజర్ ఎం దేవేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం చంద్రుగొండ ఆర్టీసీ బస్టాండ్ ను కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన దేవేందర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి డిపో నుండి బదిలీపై కొత్తగూడెం రావడం జరిగిందన్నారు. కొత్తగూడెం డిపో పరిధిలో ఉన్న బస్టాండులను పరిశీలించి వాటి స్థితిగతులను తెలుసుకోవడం కోసం రావడం జరిగిందన్నారు. చంద్రుగొండ ఆర్టీసీ బస్టాండ్ లో టాయిలెట్లు, మరుగుదొడ్లు, నిర్మించి ప్రతి బస్సును బస్టాండ్ లో ఆగేలా చర్యలు చేపడతామన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో క్యాంటీన్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరడం జరిగిందని. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులు తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# తెలంగాణ ప్రజలని నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

## -కీలక రంగాలైన ఈజీఎస్ పథకాన్ని నిర్వీర్యం చేసే బడ్జెట్

## - ఉపాధి కల్పన, ఎరువులు, ఆహార సబ్సిడీలకు కోతపెట్టడం దారుణం

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**
కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశపర్చిందని, ఇది కక్షసాధింపు చర్యేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కేంద్ర బడ్జెట్టుపై అయన స్పందిస్తూ విభజన హామీల్లో భాగమైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటును ఎప్పటినుంచో తెలంగాణ ప్రజలు కోరుకుం టున్నారని, వాటికి నిధులు ఇవ్వకుండా మొండిచేయి చూపారన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మక్కువచూపిన కేంద్రం తెలంగాణలోని పాలమూరు, రంగారెడ్డి ఇరిగేషన్ ఎలాంటి నిధులివ్వకుండా అన్యాయం చేశారని అన్నారు. విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని విద్యారంగ నిపుణుల, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేవలం 3.25శాతం నిధులు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. కీలకమైన రంగాలైన ఉపాధి కల్పన, ఎన్ఆర్ఇజిఎస్, ఆహార సబ్సిడీ, ఎరువుల సబ్సిడీపై భారీ కోతలు విధిం చారని, గత ఏడాదికంటే ఎన్ఆర్ఇజిఎస్ పథకానికి రూ.4,806కోట్లు, ఆహార సబ్సిడీకి రూ.66,750 కోట్లు, ఎరువుల సబ్సిడీకి రూ.87,000కోట్లు, ఉపాధి కల్పనకు రూ.433 కోట్లు కోతపెట్టి రైతులను, పేదలను, కూలీలను, నిరోద్యోగ యువతను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అధికారాన్ని పదిలం చేసుకునేందుకు ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు భారీ కేటాయింపులు చేసి, విపక్ష పాలిత రాష్ట్రాలకు మొండిచేయి చూపిందని ఆరోపించారు. కేంద్రబడ్జెట్టులో అన్యాయం జరుగుతున్నా రాష్ట్రానికి చెందిన బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ నోరు మెదపకపోవడ సిగ్గుచేటని విమర్శించారు.

# రాయల చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం పోరాడుదాం

## -సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్






**ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్) -**
పేదల పక్షపాతి సమ సమాజ స్థాపన కై పోరాడే , విప్లవ యోధుడు రాయల చంద్రశేఖర్ ఆశయ సాధన కోసం దోపిడీకి గురయ్యే ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని సి పి ఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ పేర్కొన్నారు. మంగళవారం ముత్యాలంపాడు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాయల చంద్రశేఖర్ కి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ముత్యాలంపాడు గ్రామ కమిటీ కార్యదర్శి ఈసం అశోక్ అధ్యక్షతన సంతాప సభలు నిర్వహించడం జరిగింది. ఈ సభల్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్య వర్గ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్ళు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎవలేని త్యాగం చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. రాయల చంద్రశేఖర్ 1972లో ఖమ్మంలో ఎస్ఆర్ అండ్ బీజీఎస్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి , పిడి ఎస్ యూ లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దళంలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని అన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు, హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ప్రధానంగా ఇల్లందు ప్రాంతంలో ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు. కాచనపల్లి, ముస్సి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు. చంద్రశేఖర్ నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు కల్లూరి కిషోర్ మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండల నాయకులు కల్లూరి పద్మ,ఈసం బాబురావ,కారం బాలరాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు పొడియం రాజు ఈసం శివ,రామకృష్ణ, విజయ్, మడకం నాగేష్, పుల్లయ్య, పెనుబల్లి ముత్యాలరావు, సున్నం ముత్తాలరావు, మడివి సీతారాములు, తాటి నాగేష్, కుంజా రంగారావు, ఈసం బాలరాజు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# కామన్ సర్వీస్ సెంటర్ సొసైటీ జాయింట్ సెక్రెటరీగా సాయి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
జిల్లా కామన్ సర్వీస్ సెంటర్ సొసైటీ జాయింట్ సెక్రెటరీగా ధరావత్ సాయి కృష్ణను నియమించినట్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్లు ప్రతి గ్రామంలో ,పట్టణంలో నడుస్తున్నాయని, సరైన ఆదరణ లేక సెంటర్లు నడవక చాలా మంది ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ విఎల్ ఈ ల సమస్యలను పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. సిఎస్సి లో రాష్ట్ర సర్వీసులు అనుసంధానం చేసే విధంగా రాష్ట్ర కమిటీ భాగస్వామ్యంలో ముందుకు వెళ్తానని సాయి కృష్ణ తెలిపారు.

# పాఠశాలకు వెళ్ళవలసి వస్తుందని విద్యార్థి ఆత్మహత్య



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -**
పాఠశాలకు వెళ్లవలసి వస్తుందని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. రొల్లగడ్డ తండా కు చెందిన అజ్మీర వీరు, అరుణ దంపతుల కుమారుడు అజ్మీర సుధీర్ (10) తమ గ్రామంలోని పాఠశాలలో ఐదవ తరగతి వరకు విద్యనభ్యసించాడు. ఆరవ తరగతిలో గుండాల గురుకుల పాఠశాలలో సీటు లభించింది. వారం రోజుల క్రితం తల్లిదండ్రులు గురుకుల పాఠశాలలో జాయిన్ చేశారు. ఈ క్రమంలో సోమవారం పాఠశాలలో ఉండనని తల్లిదండ్రులకు కబురు పంపించి తల్లిదండ్రులతో పాటు ఇంటికి వచ్చాడు. వచ్చినప్పటి నుండి నేను పాఠశాలకు వెళ్లనని అంటున్నాడు. ఈ క్రమంలో తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లకపోయినా పరవాలేదు మన ఇంటి దగ్గరే ఉండి చదువుకోమని నచ్చ చెప్పారు. మంగళవారం ఉదయం తల్లిదండ్రులు చేను పని నిమిత్తం చేను వద్దకు వెళ్లగా ఎలాగైనా తల్లిదండ్రులు తనను పాఠశాలకు పంపిస్తారని భయంతో ఇంట్లో ఉన్న పురుగు మందు సేవించాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యుల సహాయంతో గుండాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో మృతి చెందాడు. గుండాల ఎస్సై రాజమౌళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# పాఠశాలలకు బల్లలు వితరణ



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -**
మండల పరిధిలోని జగ్గయ్య గూడెం పాఠశాలకు సిపి మొక్కజొన్న విత్తన కంపెనీ వారు మంగళవారం బెంచీలతోపాటు వాటర్ ఫిల్టర్, కుర్చీలు,విద్యార్థులకు కంపాక్స్ బాక్స్ లు అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీపీ కంపెనీ పాఠశాలకు ఉదారంగా బల్లలతో పాటు వివిధ వస్తువులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపి సీడ్స్ స్టేట్ ఇన్చార్జ్ రాజశేఖర్, జడ్పిటిసి వాగబోయిన రామక్క, పుల్ల ఖండం ఉపేందర్ రావ్, అనుముల వెంకటేశ్వరరావు, మానాల ప్రణీత్, మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, మోహన్రావు, పాంబోయినముత్తయ్య, బాబు సుధాకర్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## వోల్టేజ్‌లో హెచ్చు తగ్గులు లేకుండా కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడతాయి

**– టిజిఎన్‌పిడిసిఎల్ ఎస్.ఈ బి.బీకమ్‌సింగ్**



**కొత్తగూడెం టౌన్ సూర్య (మేజర్‌న్యూస్)**

వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాలో వోల్టేజ్‌లో హెచ్చు తగ్గులు లేకుండా కెపాసిటర్ బ్యాంకులు ఎంతగానో ఉపయోగపడుతాయని టిజిఎన్‌పిడిసిఎల్ సూపరింటెం డింగ్ ఇంజనీర్ (ఎస్.ఈ) బి.బీకమ్‌సింగ్ అన్నారు. మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వినియోగ దారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంగా జిల్లా సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బ్యాంకులు 76 పెట్టినట్లు తెలిపారు. ఇంకను కెపాసిటర్ బ్యాంకులు 5 పెట్టనున్నట్లు వివరించారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్–స్టేషన్, లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్‌లోడ్ కాకుండా నియంత్రిస్తు న్నదన్నారు. సబ్–స్టేషన్‌లలో 1.0 ఎంవిఏఆర్, 2.0 ఎంవిఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని, అలాగే 11 కెవి లైన్లలో 600 కెవిఆర్ కెపాసిటర్లు అమర్చడం వలన పవర్ ఫాక్టర్ మెరుగు పడుతుందన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు, పారిశ్రామిక ఫీడర్లకులో వోల్టేజ్ వలన మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతాయన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్‌ఫాక్టర్ ఘననీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయన్నారు. టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయాని, పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందని అన్నారు. పారిశ్రామిక వినియోగదారులకు కెపాసిటర్లు పెట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వీటివలన ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు.

# సహకారం స్వాహా



**–పెండింగ్ బిల్లులు చెల్లించకుండా మళ్ళీ సరఫరా అంటే ఎలా?**

**–బిల్లులు రాలేదా? వస్తే స్వాహా చేశారా?**

**–విపత్తు నిర్వహణ నిధులు మాయం చేసిందెవరు?**

**–సరుకులు సరఫరా చేయలేమని తేల్చి చెప్పిన వ్యాపారులు?**

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) –**

వరద విపత్తు వల్ల పంపు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా కేంద్రాలను ఏర్పాటు చేసి ఆ కేంద్రాలలో వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తుంది. ఈ క్రమంలోనే సోమవారం చర్ల రెవెన్యూ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో, వర్తక సంఘం సభ్యులతో నోడల్ ఆఫీసర్, తహసిల్దార్లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గతంలో సరఫరా చేసినట్లుగానే పునరావాస కేంద్రాలకు నిత్యవసర సరుకులను సరఫరా చేయాలని వర్తక సంఘం సభ్యులను కోరగా గత అనుభవాల దృష్ట్యా వారు సుముఖత వ్యక్తం చేయలేదు. ఇంతకు గతంలో ఏం జరిగింది, వ్యాపారులు సరుకులు ఎందుకు సరఫరా చేయనంటున్నారు? పునరావాస కేంద్రాలకు నిత్యావసర సరుకులు సరఫరా చేసేందుకు స్థానిక వ్యాపారులు సుముఖంగా లేనట్లేనా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. 2022 వ సంవత్సరం జూలై నెలలో వరదలు వచ్చిన సమయంలో పునరావాస కేంద్రాలకు సరుకులు సరఫరా చేసినందుకుగానూ సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లించలేదని వ్యాపారులు అధికారితో వాపోయినట్లు సమాచారం. ఈ కారణంగానే తాము మళ్ళీ సరుకులు సరఫరా చెయ్యాడానికి సిద్దంగా లేమని తేల్చి చెప్పినట్లు తెలిసింది. వ్యాపారుల రియాక్షన్ చూసి తహశీల్దార్ సైతం మూగబోయినట్లు తెలిసింది.... ఒక్కొక్క వ్యాపారికి రూ 50 వేల నుండి రూ లక్షన్నర వరకు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే పునరావాస కేంద్రాలలో వంట చేయడానికి గ్యాస్ డీలర్లు పంపిణీ చేసిన గ్యాస్ సిలిండర్లు పెద్దమొత్తంలో మాయమైనట్లు తెలిసింది. తీసుకున్న గ్యాస్ సిలిండర్లకు పైసలు చెల్లించకపోగా ఖాళీ సిలిండర్లను సైతం మాయం చేసినట్లు తెలుస్తోంది. కాగా 2022 సంవత్సరం వరద విపత్తు నిర్వహణకు సంబంధించిన నిధులు సుమారు రూ 64 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరైనట్లుగా సమాచారం. ఈ నిధులతో స్థానిక వ్యాపారుల వద్ద చేసిన అప్పులు తీర్చకుండా ఎవరి జేబులోకి వెళ్లాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ తతంగంలో అప్పట్లో విధులు నిర్వహించిన మండల స్థాయి అధికారి పాత్ర ఉన్నదని స్థానికులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. పునరావాస కేంద్రాలకు వ్యాపారులు నిత్యవసర సరుకులు సరఫరా చేయకపోతే వరద బాధితుల పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విపత్తులో కూడా కక్కుర్తి చూపించిన అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

# అధిక వడ్డీలతో (గిరి) గిరీలు

**–ఏజెన్సీలో యథేచ్ఛగా వడ్డీ వ్యాపారుల దోపిడీ..!....**

**–అనుమతులు లేకుండా ఫైనాన్స్ దందా..?**

**అధిక వడ్డీలు.. ఆపై దౌర్జన్యాలు...**

**–పేదల అవసరాలను బట్టి వడ్డింపు...**

**–దృష్టి సారించని పోలీసులు , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు**

**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–**


ఏజెన్సీ ప్రాంతంలో (గిరి) గిరీల దందా రోజురోజుకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. అవసరాలను ఆసరాగా చేసుకొని ఇష్టానుసారం వడ్డీ వసూలు చేస్తూ పేద, మధ్య తరగతి ప్రజల రక్తం తాగుతున్నారు. అసలను మించి వడ్డీ చెల్లించినా... ఇంకా మిగిలే ఉందంటూ దాడులకు తెగబడుతున్నారు. భద్రాద్రి. కొత్తగూడెం జిల్లా, కరకగూడెంలో వడ్డీ (గిరి) వ్యాపారులు పేదలను దోపిడీ చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 'గిరి' జన చట్టాలను తుంగలో తొక్కి ఎటువంటి రిజిస్ట్రేషన్లు లేకుండా, పేద, మధ్య తరగతిప్రజలు, అమాయకుల అవసరాలను ఆసరాగా చేసుకుని చారాణ ఇచ్చి భారాణ వడ్డీతో లక్షలు రూపాయలు సంపాదిస్తున్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చేతికి చిక్కి పేదలతోపాటు సామాన్యులు, వివిధ రకాల వ్యాపారస్తులు ఆటో, మ్యాజిక్ డ్రైవర్లు, ప్రవేట్ ఉద్యోగులు వడ్డీలు చెల్లించలేక విలవిల్లాడుతున్నారు. అడ్డుచెప్పేవారు. లేకపోవడంతో వారి ఆగడాలకు అంతులేకుండా పోతోంది. అవసరాన్ని బట్టి రూ.10 నుంచి రూ.20 వరకు వడ్డీ లాగుతూ పేదలను దోపిడీ చేస్తున్నారు. నెలవారీ, వారం, డైలీ(రోజు) కలెక్షన్ల పేరుతో వడ్డీకి డబ్బులిచ్చి రూ. లక్షలు రూపాయలు గడిస్తున్నారు. ఈ వడ్డీ వ్యాపారుల ఒత్తిళ్లు తట్టుకోలేక కొందరు ఇళ్లు వదిలి వెళ్లిపోతుంటే.. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా రు.. వడ్డీ వ్యాపారులు ఖాళీ చెక్కులు, స్టాప్ పేపర్లపై సంతకాలు, రుణగ్రహీతల, స్థలాలను తాకట్టుపెట్టుకుని చివరకు దౌర్జన్యంగా వాటిని స్వాధీనం చేసుకుంటున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.వడ్డీ వ్యాపారులు అప్పు కోసం వచ్చే వారి అవసరాలను బట్టి ఒక్కొక్కరితో ఒక్కోరకంగా వడ్డీ వసూలు చేస్తున్నారు. చిన్న చిన్న వ్యాపారులు, తోపుడు బండ్లు, హొటళ్లు, టి దుకాణాలు, తదితర వ్యాపారులు ఎక్కువగా ఏరోజుకారోజు జరిగే వ్యాపారం మీద ఆధారపడి జీవిస్తుంటారు. ఇలాంటి వారు పెట్టుబడి కోసం డైలీ ఫైనాన్స్ వారిని ఆశ్రయిస్తే.. అవసరాన్ని బట్టి ఉదయం రూ.10వేలు ఇచ్చి.. సాయంత్రం రూ. 12 వేలు వసూలు చేస్తున్నారు. తద్వారా రోజుకు అదనంగా ఒక్కొక్కరూ రూ.2000 చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ లెక్కన పేదలు చేస్తున్న వ్యాపారంలో వచ్చే ఆదాయం సగం ఫైనాన్స్ వారికే చెల్లించాల్సి వస్తోంది. డబ్బులు చెల్లించడంలో ఆలస్యమైనా, మళ్లీ వారి వద్దే అప్పు తీసుకోకపోయినా వారిపై పలు రకాలుగా ఒత్తిడి పెడుతున్నట్టు బాధితులు ఆరోపిస్తున్నారు.

**–అనుమతి లేకుండానే...!**

ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి అనుమతి లేకుండానే వ్యాపారులు విచ్చలవిడిగా వడ్డీవ్యాపారం సాగిస్తున్నారు. ప్రధానంగా ఫైనాన్స్, తాకట్టు వ్యాపారాలు చేయాలన్నా నిబంధనలు ప్రకారం అనుమతి తీసుకోవాల్సి ఉంది. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, పోలీసు శాఖ ద్వారా లైసెన్సలు కలిగి ఉండాలి. లైసెన్సులు పొందిన వారు మాత్రమే నియమ నిబంధనలకు లోబడి వ్యాపారాలు కొనసాగించాలి. కానీ కరకగూడెంలో ఎలాంటి లైసెన్సలు లేవు. పోలీసు యంత్రాంగం ఇలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారి దోపిడీకి కళ్లెం వేయాలని బాధితులు వాపోతున్నారు. అధిక వడ్డీలకు సంబంధించి కొందరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే సంబంధిత వడ్డీ వ్యాపారులు పోలీసులకు కాసులు సమర్పించి చర్యలు తీసుకోకుండా చూసుకుంటున్నారని కొందరు బాధితుల ద్వారా తెలుస్తోంది. మరికొందరు పోలీసులైతే కేసులు నమోదు చేయకుండా వడ్డీ వ్యాపారులకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

**–చిరు వ్యాపారిస్తులే లక్ష్యంగా:–**

మణుగూరులో వడ్డీ వ్యాపారుల కొంత రకం దోపిడీకి తెరలేపారు. సామాన్యులు, మధ్యతరగతి వారికి వడ్డీకి ఇస్తే సక్రమంగా చెల్లించలేదనే ఉద్దేశంతో చిరు వ్యాపారస్తులకు, ప్రవేట్ ఉద్యోగులు లక్ష్యంగా చేసుకుం టున్నారు. ఆర్థిక ఇబ్బందులున్న చిరు వ్యాపారులు, ప్రవేట్ ఉద్యోగులను



తెలుసుకుని వారికి రూ.100కు రూ.10 నుంచి వారి అవసరాలను బట్టి మరింత రెట్టింపు వడ్డీలతో అప్పు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు వడ్డీ వ్యాపారులు ఉద్యోగుల వద్ద ఏటీం కార్డులు, బ్యాంకు పాస్ పుస్తకాలు తీసుకుని అప్పుగా డబ్బులు ఇస్తున్నారు. ఇలా పలు రకాల గ్యారెంటీలతో వడ్డీ వ్యాపారులు జిల్లాలో ప్రజల శ్రమను దోచుకుని కోట్లకు పడగలెత్తుతున్నారు. రుణ గ్రహీతలు మాత్రం వడ్డీలు చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారు.

**–వడ్డీ ముందే కట్:–**

వడ్డీ వ్యాపారులు అప్పు ఇచ్చేటప్పుడు ముందుగానే వడ్డీ కట్ చేసుకొని మిగితా డబ్బులు ఇస్తున్నారు.వీటిని రోజువారీగా వసూలు చేస్తుంటారు. దీంతో చేసిన కష్టం వడ్డీలకే సరిపోతోందని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అనుమతుల్లేని ఫైనాన్స్ వ్యాపారులపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాల్సిన పలు రాజకీయ నేతలు, గిరిజన సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

**–రోజువారీ వసూళ్లు:**

సాయంత్రం సమయంలో కూర మార్కెట్లు, చిరు వ్యాపారులు, చికెన్, దుకాణాలు, ఆటో డ్రైవర్ల నుంచి వడ్డీ వసూలు చేస్తుంటారు. రోజువారిగా వసూలు చేసే వారు రూ.10 వేల అప్పు కోసం ముందుగానే రెండు వేలు వడ్డీ కింద తీసుకొని రూ. 8 వేలు ఇస్తారు. అప్పుదారుడు రోజుకు రూ.200 చొప్పున 50 రోజుల పాటు చెల్లిస్తే రూ. 10 వేల అప్పు తీరుతుంది. అంటే 50 రోజులకు రూ. 2వేలు వడ్డీ అన్నమాట. ఏజెన్సీ ప్రాంతంలో అధికారులు దృష్టి సారించి అధిక వడ్డీల నుంచి ప్రజలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

# బేబీమూన్ హైస్కూల్‌లో స్పెల్ బీ పోటీలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

నగరంలోని బేబీమూన్ డే అండ్ రెసిడెన్షియల్ స్కూల్ లో సోమవారం రెండు నుండి ఐదు తరగతుల విద్యార్థులకు థ్రీ రౌండ్ సెమీ ఫైనల్ పద్ధతుల్లో స్పెల్ బీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ "ప్రతి తరగతి గదిలో రేపటి కొత్తతరం నిర్మాణం అవుతుందని" నమ్ముతున్నాం అందుకు తగినట్లుగాప్రాథమిక స్థాయిన ంచే విద్యార్థులు తమ భాషా నైపుణ్యాలను సాహిత్య విశేషాలను భావ వ్యక్తీకరణ చక్కని ఉచ్చారణ లేఖన సామర్థ్యాలను పెంపొందించు కోవడానికి ఈలాంటి భాషా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఉద్బోధించారు. ఈ నాటి పోటీ ప్రపంచంలో యాభై వసంతాలు అలుపెరగని తమ సుదీర్ఘ విద్యా ప్రయాణంలోఎక్కడా రాజీ పడకుండా మారిన ఆధునిక విద్యా పద్ధతుల్లోబోధన చేస్తూ " విత్ ఇంగ్లీష్ యూ ఆర్ గ్లోబల్ వితౌట్ ఇంగ్లీష్‌యూ ఆర్ లోకల్" అన్న చందాన విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞావంతులుగా విశ్వ విజేతలుగా స్పోకెన్ స్టాండర్సు ప్లేవే మెథడ్ పద్ధతుల్లో ప్రపంచ విజ్ఞానం అందిపుచ్చుకునేలా తర్ఫీదు నిస్తున్నాం అని అన్నారు. ఇటువంటి భాషా నైపుణ్యాల కార్యక్రామాలు నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో వ్యక్తీకరణ చదవడం రాయడం లేఖారచన




భాషణము మెరుగైన భావ ప్రకటన మొదలైన నైపుణ్యాలు అలవడతాయి అని అన్నారు రానున్న రోజుల్లో పాఠశాలలో నిర్వహించ బోయే ఐ ఐ టి ఫౌండేషన్ క్విజ్ పోటీలకు విద్యార్థులందరూ సంసిద్ధులుగా ఉండాలని పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ ఉద్ఘాటించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. ఆ నాటి కార్యక్రమానికి యాజమాన్యం బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చలో ఢిల్లీని జయప్రదం చేయండి

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూలై 23 :**

పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 5, 6, 7 తారీకుల లో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నాడు స్థానిక సత్తుపల్లి నియోజకవర్గ సంఘ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దుసా వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గౌరవ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో డిసెంబర్ 5, 6 ,7 తేదీల్లో ఢిల్లీ కేంద్రంగా కేంద్ర మంత్రులను, ప్రతిపక్ష పార్టీల నేతలను, వివిధ పార్టీల ఎంపీలను కలిసి పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టాలని విజ్ఞప్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు అనంతరం జంతర్ మంతర్ వద్ద బీసీలలో నెలకొన్న అనేక



సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు శ్రీనివాస్ తెలిపారు. కాబట్టి మూడు రోజులు పాటు ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమాలకి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, యువజన విభాగం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మరీదు ప్రసాద్, సంక్షేమ సంఘం సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు, యువజన విభాగం సత్తుపల్లి మండల అధ్యక్షులు హమీద్, రామారావు, సాయి వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు :యం.విజయలక్ష్మి



**వైరా. సూర్యమేజర్ న్యూస్:-**

జిల్లా వ్యవసాయ అధికారి యం. విజయనిర్మల మంగళవాము ఖానాపురం రైతు వేదిక నందు దృశ్యవాణి మాధ్యమం ద్వారా రైతులకు సలహా ఇచ్చే కార్యక్రమాన్ని పర్యవేక్షించి రైతులతో ముఖాముఖి జరిపినారు. అదేవిధంగా ఎరువుల దుకాణాలు తనిఖీలు' రుణమాఫీ' లబ్ధిదారుల తో చర్చా కార్యక్రమ%శీ%లోపాల్గొన్నారు. ముఖ్యంగా రైతు బీమా' కొత్త పట్టాదారులందరు కూడా అదేవిధంగా రెన్యువల్ డేటా లో ఏమన్నా తప్పులు' నామిని మార్పులు' న్నా వెంటనే సంబంధిత రైతు వేదికలోని ఏఈఓ తో గాని మండల వ్యవసాయ అధికారితో గాని దరఖాస్తు చేసుకొని బీమా అర్హులుగా పొందవలసిందిగా కోరారు. రైతు వారిగా ముచ్చటించి వెంటనే సకాలంలో తిరిగి లోన్ పొందేలా రుణమాఫీ అయిన తర్వాత బ్యాంకు వారి దగ్గర నుంచి సక్రమమైన పద్ధతిలో వ్యవసాయ పెట్టుబడికి అనుకూలంగా బ్యాంకు నుంచి కొత్త లోన్ పొందారా లేదా అని వాకప్ చేయడం జరిగింది ఎరువులు' యూరియా డిఐపి నిలువలు సమృద్ధిగా ఉన్నాయా లేదా అనేది చూసుకోవడం జరిగింది. అదేవిధంగా పైర్లు వచ్చేటువంటి చీడపీడల సమస్యపై రైతులకు అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఏఈవోలు అదేవిధంగా ఏ డి ఆఫీస్ టెక్నికల్ ఏవో. వాహిని రైతులు పాల్గొన్నారు రుణమాఫీ లబ్ధిదారుల ముఖాముఖిలో తాటిపూడి గ్రామస్తులు మాజీ సర్పంచ్ జయరాజు. జువాజి నాగేశ్వరావు తదితర రైతులు పాల్గొన్నారు.

## లంబాడీల ఐక్యవేదిక ( లైవ్ ) ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా గుగులోతు రవి ఎన్నిక!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**




కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన గుగులోతు నాయక్ ను లంబాడీల ఐక్యవేదిక ( లైవ్ ) ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ జాదవ్ రమేష్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుగులోతు రవి మాట్లాడుతూ లంబాడాల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తనకు ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

## అమెరికాలో సీటు సాధించిన సుమంత్‌ను సన్మానిస్తున్న ఎంపీటీసీ కొండూరి కిరణ్



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూలై 23 :**

పట్టణం లో శాంతినగర్ కు చెందిన కొరకొప్పు సుమంత్ ఈ నెల 24 న (బుధవారం) , పై చదువుల నిమిత్తమై (ఎం ఎస్ చేయడానికి) అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రం వేళ్ళుచున్న సందర్భంగా, విద్యార్థి సుమంత్ ను స్థానిక ఎంపీటీసీ కొండూరి కిరణ్ కుమార్ శాలువాలతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. వారి తల్లి దండ్రులు వెంకటేశ్వర్లు, నిర్మల లను అభినందించారు. విద్యా పరంగా ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని పట్టుదలతో సాధించిన విద్యార్థి కొరకొప్పు సుమంత్ మరి కొందరకు ఆదర్శంగా నిలిచాడని అభినందిస్తూ,తను మున్ముందు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని కాంక్షించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రముఖులు, చర్చ్ ల పాస్టర్స్ , శాంతి నగర్ కాలనీ పెద్దలు, యం ఆర్ పి ఎస్ ఎస్ డి ఎస్ యం ఈ ఎఫ్ సంఘాలు, ఐ బీ సీ యూత్ , సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన యువజన సంఘం అధ్యక్షుడిగా బానోతు బాలకృష్ణ నాయక్!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం జిల్లా సేవాలాల్ సేన జిల్లా సదస్సులో రాష్ట్ర కన్వీనర్ శ్రీకాంత్ కామేపల్లి మండలంరుక్కి తండా గ్రామానికి చెందిన బానోతు బాలకృష్ణను ఖమ్మం జిల్లా సేవాలాల్ సేన యువజన సంఘం అధ్యక్షుడిగా నియమించారు. తనకు ఈ అవకాశం కల్పించిన సంజీవ్ నాయక్ గారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినీలకు సన్మానం

**ఏన్కూరు.సూర్య మేజర్ న్యూస్:**



మండల కేంద్రమైన ఏనుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయినీలకు మంగళవారం సన్మానం చేశారు. పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసిన అన్నపూర్ణ, అనిత అనే ఉపాధ్యాయనీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు పాండురంగయ్య మాట్లాడుతూ పాఠశాలలో మాతోపాటు పనిచేసి ఎంతో మంది విద్యార్థులకు విద్యనభ్యసించారన్నారు. బదిలీపై వెళ్లిన పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఆయన కోరారు. ఉద్యోగరీత్యా బదిలీలు సహజమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు చంద్రిక, నిర్మల, సత్యవతి, లతా, నాగమణి, చైతన్య భారతి, వ్యాయామ ఉపాధ్యాయుడు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మేడిపండు లాగా,పక్షపాతంతో కూడుకొని ఉన్నది

## –షేక్ అఫ్రోజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు




**కల్లూరుటౌన్,నేటిదినపత్రిక సూర్య న్యూస్(జులై23):** కేంద్రం ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మంగళవారం 7వ సారి పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పక్షపాతంతో కూడుకొని ఉన్నది, తమ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం కొన్ని రాష్ట్రాలకే ఎక్కువ నిధులు కేటాయించి స్వామి భక్తిని ప్రదర్శించింది .1.48 కోట్లు రూపాయలు విద్య నైపుణ్య అభివృద్ధికి ఏ మూలకు సరిపోవని, గ్రామీణ అభివృద్ధికి కేటాయించిన నిధులు చూస్తే,2.66 లక్షల కోట్లు రూపాయలు దేశవ్యాప్తంగా చూసినప్పుడు కేటాయింపులుతక్కువగా ఉన్నాయి .గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ఇప్పుడు మరలా గ్రామీణ ప్రాంత పేదలకు మూడు కోట్ల ఇల్లు కట్టిస్తామని చెప్పడం మోసపూరితమైనది వచ్చే సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయం కోటి మందితో చేపడతామని చెప్పడం వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు చూస్తే1.52 లక్షల కోట్ల మాత్రమే ఇది రైతాంగాన్ని మభ్యపెట్టే కార్యక్రమం అని అన్నారు. కోట్ల మంది విద్యార్థులు చదువుకుంటుంటే సంవత్సరానికి ఒక్క లక్ష మందికి విద్యా రుణం ఇస్తామని చెప్పడం విద్యార్థులను మోసం చేయడమేఅని, విద్యారంగానికి కేటాయించిన నిధులు అరకొర. గతంలో ఇస్తామన్నా రెండు కోట్ల ఉద్యోగాలు మాటను మరిచి కొత్త వాగ్దానాలు చేస్తున్నారు.500 పెద్ద కంపెనీలు పెట్టి కోటి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పటం పెద్ద అబద్ధం. ప్రజా సంక్షేమానికి ఖర్చు పెట్టాల్సినటువంటి నిధులు ప్రజల సామాజిక ఆర్థిక అసమానతలు పోగొట్టడానికి బదులు ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న దేవాలయాలన్నీ అభివృద్ధి చేస్తామని చెప్పటం రాజకీయం తప్ప మరొకటి కాదని అన్నారు. 8 నెలల కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేదిగా ఉంది. ఆశ్చర్యకరంగా అప్పులు వసూలు చేయటానికి ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, అప్పులు రద్దు చేసేది వీరే బడా బడా పెద్దలకి రాయితీలిచ్చి ఆదుకునేది వీరే ప్రజలను నమ్మించడానికి ఇటువంటి ట్రిక్స్.12 ఇండస్ట్రియల్ పార్క్ లు పెడతామని చెప్పారు.అవి ఎక్కడో చెప్పలేదు,వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు అనుగుణంగా కేటాయింపులు లేవు .

కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగతా వాటిని విస్మరించారు. తెలంగాణకు విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదు. తెలంగాణ ఎడల వారికున్న వైఖరి తెలియజేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుషేక్ ఆఫ్రోజ్ అన్నారు.

# మానవ మనుగడకు మొక్కలే ఆధారం



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మానవ మనుగడకు మొక్కలే ప్రధాన ఆధారమని మండల పరిధిలోని గోవిందాపురం- ఎల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి అన్నారు. మంగళవారం న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 9 వేల ఆర్గానిక్ మొక్కలను (టమాటా, వంగ ) గ్రామ ప్రజలకు, పాఠశాలలోని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృష్టిలో ఆక్సిజన్ ఇచ్చే శక్తి సహజ సిద్ధంగా మొక్కలకు ఉందని ఆమె తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెట్లు లేకపోతే మానవ మనుగడ కూడా కష్టతరమన్నారు. పచ్చదనం పెంపొందించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. మానవ మనుగడకు మొక్కలే ఆధారం అన్నారు. ప్రకృతిని పర్యావరణాన్ని రక్షించుకోకపోతే అతివృష్టి అనావృష్టి తో మానవ మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ లక్ష్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ, జిల్లా రజక సంఘం నాయకులు గరిడేపల్లి రవి, సోషల్ వర్కర్ కోట కిషోర్, రైతు సంఘం నాయకులు జక్కుల రామారావు, బాలస్వామి వీరబాబు, కే బాబు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఆటల పోటీలు

## –ముఖ్య అతిథిగా,విశిష్ట అతిథిగా పాల్గొన్న కడవెండి,రేగూరి

## –గెలుపొందిన వారికి బహుమతులు అందజేత





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రీన్ ట్రీ స్పోర్ట్స్ కన్వెన్షన్ హాల్లో జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా లెవెల్ షటిల్ బ్యాట్మెంటన్, చదరంగం లో సీనియర్స్ ,జూనియర్స్ ఆటల పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కడవెండి శ్రీనివాస్, విశిష్ట అతిథిగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు పాల్గొన్నారు. ఆటల పోటీల్లో జిల్లాలో ఉన్నటువంటి ఆర్యవైశ్య సోదర సోదరీ మనులు 200 మంది హాజరయ్యారు. సెటిల్ బ్యాట్మెంటన్ మహిళ విభాగం నుంచి విన్నర్స్ మొదటి ప్లేస్ వాసవి క్లబ్ వనిత మధిర గుండా సింధూరి,తన్విత ఖమ్మం రన్నర్స్ గా,ద్వితీయ స్థానం వనిత భక్త రాము దాస్ నేలకొండపల్లి రేగూరి వాసవి,వల్లభ పరిమళ సెటిల్ బ్యాట్మెంటన్ జెంట్స్ విభాగం నుంచి విన్నర్స్ మొదటి ప్లేస్ వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి గెల్లా సుధీర్,గెల్లా భాను రన్నర్స్ ద్వితీయ స్థానం వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి గెల్లా మహేష్,కొ త్తా కిరణ్ చదరంగం పోటీలలో సీనియర్స్ మొదటి స్థానం వనిత ముదిగొండ కురువెళ్ల స్వాతి ద్వితీయ స్థానం వాసవి క్లబ్ సాయి గణేష్ నగర్ బోనకల్ రోడ్డు ఖమ్మం బొజ్జ వెంకట రామకృష్ణ చదరంగం జూనియర్స్ మొదటి ప్లేస్ వాసవి క్లబ్ పాల్వంచ సంక ఆరాధ్య ద్వితీయ స్థానం కొత్తగూడెం నిడమనూరు శశాంత్ వీరందరికీ జిల్లా నుంచి సర్టిఫికెట్స్ ప్రైజ్ మనీ విన్నర్ కి గోల్డెన్ మెడల్ రన్నర్స్ కి సిల్వర్ మెడల్స్ గవర్నర్ అధ్యక్షతన ముఖ్య అతిథుల చేతుల మీద అందజేశారు.జిల్లాలో విజేతలగా నిలిచిన వారిని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ తరపున ఆగస్టు 10,11 తారీఖులలో తమిళనాడులోని తిరుచిలో గేమ్స్ నిర్వహించబడును ఇక్కడ అర్హులైన వారిని జిల్లా కమిటీ వారిని పంపించడం జరుగుతున్నది.జిల్లాలో జరిగిన పోటీలకు సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చు దాత ఖమ్మం మయూరి సెంటర్ జనుకుల నారాయణరావు హాస్పిటల్ ఆర్య మెడికల్ ప్రొప్రైటర్ కడవెండి శ్రీనివాస్ జిల్లాలో ఇంతటి స్పోర్ట్స్ మీట్ సేవా కార్యక్రమం నిర్వహించిన గవర్నర్ గుమ్మడవల్లి శ్రీనివాస్ ని ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రే గూరి హనుమంతరావు అభినందనలు తెలియజేశారు.

# కోలేటి మృతదేహానికి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ అశ్రునివాళి....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–** చింతకాని మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన చింతకాని సొసైటీ మాజీ చైర్మన్ కోలేటి సూర్య ప్రకాష్ రావు మృతదేహానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు శ్రద్ధాంజలి ఘటించారు. సూర్య ప్రకాష్ రావు తో కలసి పనిచేసిన రోజులను ఆయన ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు ,వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, బిఆర్ఎస్ నాయకులు వేముల నర్సయ్య ,గడ్డం శ్రీను, ఆళ్ళ పానకాలరావు,ఆలస్యం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం నాయకుడు లెనిన్ గుండెపోటుతో మృతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధి లోని మోటాపురం గ్రామానికి చెందిన సీపీఎం మండల నాయకులు చావా లెనిన్ (50) మంగళవారం గుండెపోటు తో మృతి చెందారు.ఖమ్మం లోని తన నివాసంలో ఉదయం గుండెపోటు తో కుప్పకూలి పోయాడు. సీపీఎం పార్టీ లో చురుకైన పాత్ర పోషించారు .ప్రజల సమస్యల పట్ల నిరంతరం ఉద్యమాలు చేపట్టారు. మృతుడు కు భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు.మృతుడు కుమారుడు,తమ్ముడు విదేశాలలో ఉండటం వలన వారు వచ్చే వరకు మృతదేహం ను ఖమ్మం లోని ఓ ప్రవేట్ హాస్పిటల్ లో ఉంచారు.శుక్రవారం అంత్యక్రియలు జరుగుతాయని పార్టీ నాయకులు తెలిపారు. మృతదేహం ను వివిధ పార్టీల నాయకులు కె.వీ.రెడ్డి,గుడవర్తి నాగేశ్వరరావు.రావెళ్ల కృష్ణారావు,ఇంటూరి అశోక్,బెల్లం లక్ష్మి తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు.

# జననేత కోలేటి సూర్యప్రకాష్ రావు మృతి.....



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–** మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన జననేత కోలేటి సూర్య ప్రకాష్ రావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలిసి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్ననాటి నుండి వామపక్ష భావజాలంతో పెరిగిన ఆయన మండలంలోని ప్రతి ఒక్కరికి సుపరిచితుడు ప్రజా నాయకుడిగా ప్రజా సేవకుడిగా మండలంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజాసేవ చేశారాయన. మండల పరిషత్ వైస్ ఎంపీపీగా జగన్నాధపురం గ్రామ సర్పంచ్ గా చింతకాని సహకార సంఘం సొసైటీ అధ్యక్షునిగా ఇలా అనేక పదవులు వన్నెతెచ్చిన మహోన్నతమైన వ్యక్తి మరణం ప్రతి ఒక్కరిని బాధపడేలా చేసింది. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు ఉంది. కోలేటి సూర్యప్రకాష్ మరణ వార్త తెలిసిన వెంటనే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించారు మండలంలోని అన్ని పార్టీల నాయకులతో కలివిడిగా ఉండే వ్యక్తి నేడు మరణించడం తీరనిలోటని పలువురు నాయకులు అన్నారు.

## మాజీ సర్పంచ్ మహేష్‌కి పితృయోగం...

### -నివాళిఅర్పించిన పార్టీ శ్రేణులు..



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్).. తాజా మాజీ సర్పంచ్ జిల్లా.మహేష్ మాతృ మూర్తి జిల్లా. అలి వేలు(67) అనారోగ్యం తో మంగళవారం మృతి చెందింది. మండలంలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహేష్ మాతృమూర్తి మృతి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వద్దే. నారాయణరావు,సొసైటీ డైరెక్టర్ పోట్లపాలి. శ్రీను పెద్దగోపతి మాజీ సర్పంచ్ దానేయేలు చిన్నగోపతి గ్రామానికి చేరుకొని మృతిరాలి అలివేలు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహేష్ ను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగితెలుసుకొని ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. నివాళిఅర్పించిన వారిలో సామాజిక సేవకర్తలు దునుకు.వేలాద్రి, పగడాల.నగేష్ సీపీఐ పార్టీనాయకులు తాజా మాజీసర్పంచ్ దేరంగుల.లక్ష్మయ్య, కాటయ్య, మహేష్, వెంకటి,నాగయ్య,నాగరాజు తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువు మాధారం గ్రామానికి చెందిన యడవల్లి శ్రీలక్ష్మి (50) గత మూడు రోజుల క్రితం ఇంట్లోని బాత్రూమ్ లో కాలుజారి పడింది.దీంతో తలకు తీవ్ర గాయమైంది.కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది.మృతురాలి కి భర్త,కుమారుడు,కుమార్తె ఉన్నారు.పలువురు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు.

## డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు, మహ్మద్ అజ్గర్



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-

న్యూ లక్ష్మీపురం జెడ్పీహెచ్ఎస్ ఎడవల్లి జెడ్పీహెచ్ఎస్ కొన్ని సబ్జెక్ట్ లకు మాత్రమే టీచర్లు ఉండి అన్ని సబ్జెక్టులకు టీచర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు %d% న్యూ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మహ్మద్ అజ్గర్ గత కొద్ది రోజుల క్రితమే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మల్లు భట్టి విక్రమార్క మంగళవారం రోజు సంబంధిత అధికారులకు ఆర్డర్ పాస్ చేయడం జరిగింది. ప్రస్తుతం అన్ని సబ్జెక్టులకి టీచర్లను కేటాయించడంతో జిల్లా కాంగ్రెస్ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేసారు అలాగే అడిగిన వెంటనే చొరవ చూపించి డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అజ్గర్ కి న్యూ లక్ష్మీపురం విద్యార్థులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు అలాగే గ్రామంలో ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందిస్తూ సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేస్తూ వస్తున్న అజ్గర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### తిరుమలాయపాలెం మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం 100పడకల

## ఆసుపత్రిని ఇక్కడి నుంచి తరలించొద్దంటూ కళ్ళగంతలు కట్టి వినూత్న నిరసన

**-తిరుమలాయపాలెం మండల ప్రజలపై కపట ప్రేమను చూపుతున్న మంత్రులు**

**-మండలంలోని పేద ప్రజల ఆరోగ్య బాగోగులు మంత్రి గారికి పట్టవా**

**-వర్షాకాలం సీజనల్ వ్యాధులతో ప్రజలు మంచాన పడుతున్న వారి ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఆస్పత్రిని తరలించాలని చూస్తే ఊరుకోము......**





తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన మండలం అయినటువంటి తిరుమలాయపాలెం మండల ప్రజలకు గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నటువంటి సిబ్బందిని ఇక్కడి నుండి పాలేరు నియోజకవర్గం కూసుమంచి కి తరలిస్తున్నారు ఈ విషయంలో ఎంఆర్పిఎస్ బిఆర్ఎస్ బిఎస్పి అఖిలపక్ష పార్టీ నాయకులు కళ్ళకి గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు చింతిరాల నాగభూషణం మాదిగ మరియు బీఎస్పీ నాయకులు ఎన్నబోయిన రమేష్ యాదవ్ మాట్లాడుతూ దళిత బహుజన జనాభా అధికంగా ఉన్న ప్రాంతం రాష్ట్రంలోనే వెనుకబడిన మండలం గా పేరుగాంచిన తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న వంద పడకల ఆసుపత్రిని ఇక్కడి నుంచి కూసుమంచి మండలానికి మార్చాలని పెద్ద కుట్ర జరుగుతుంది తిరుమల పాలెం మండల ప్రజలపై అధికారులకు అంత చిన్న చూపు ఎందుకో మరి అర్థం కావడం లేదు వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి పేద ప్రజలకు అండగా ఉన్నటువంటి ఆసుపత్రిని మరొక మండలానికి తరలించాలని దురుద్దేశాన్ని ఇప్పటికైనా ఉపసంహరించుకోవాలని పేద బడుగు బలహీన వర్గాల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం మండలంలో ఆరోగ్యపరంగా అన్ని సౌకర్యాలతో వసతులతో మంచి వైద్యం అందిస్తున్నటువంటి సిబ్బందిని మరియు ఫర్నిచర్ వంద పడకల హాస్పిటల్ ని 35 పడకల ఆసుపత్రి గా మార్చి సిబ్బందిని తగ్గించటం జరుగుతుంది. ఇది చాలా బాధాకరం, అనైతిక చర్య,దీనికి ఈ మండలంలోని కాంగ్రెస్ పార్టీ పెద్ద తలకాయలు కూడా మౌనం వహించటం ఇంకా బాధాకరం , కావున మండల కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి పెద్ద తలకాయ నాయకుల అందరూ మంత్రి దృష్టికి లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేసి , ఇక్కడే 100 పడకల హాస్పిటల్ ను కొనసాగేలా చర్యలు మంత్రి తో జరపాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో రాబోవు స్థానిక సంస్థల లో ఇదే మా ఎజెండా అవుతుంది,మంత్రిగారు పునరాలోచన చేయాలి. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అలివేలుకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో, బి ఎస్ పి జ అధ్యక్షుడు మట్టె నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, కొమ్ము పూలే, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పగిడిపల్లి బాబు, బిఎస్పి నాయకులు నల్ల గట్టు శంకర్, బిఎస్పి మండల నాయకులు కొమ్ము నితీష్, బి ఆర్ ఎస్ నాయకులు గుగ్గిళ్ళ అశోక్, తదితరు లు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పోను విజయవంతం చేయండి





కల్లూరు సూర్య మేజర్ న్యూస్ జూలై 23 :

ఈ నెల 26, 27, 28 తేదీలో హైదరాబాద్ లో జరిగే ఫోటో ఎక్స్పో పోస్టర్ను తహసిల్దార్ పులి సాంబశివుడు, ఎస్సై షేక్ షాకీర్ ఆవిష్కరించారు.మంగళవారం తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఫోటో , వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో పులి సాంబశివుడు ఎస్సై షేక్ సాకీర్ పోస్టర్ ఆవిష్కరించి ఎక్స్పోలో జరిగే అత్యాధునిక టెక్నాలజీ తో కూడిన కెమెరాలు అందుబాటులో ఉంచడం అనేక కొత్త విషయాల పై విషయ పరిజ్ఞానం కలిగి ఫోటోగ్రాఫర్స్ అందరూ కస్టమర్లకు మంచి సేవలు అందిస్తూ, మీ కుటుంబాలు అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మర్యాల నాగేశ్వరరావు మాట్లాడుతూ , మండలంలో ఉన్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ హైదరాబాదు లో జరిగే ఫోటో ఎక్స్పో కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు అవ్వాలని ప్రతి ఒక్కరూ అక్కడ ప్రదర్శించే విషయాలపై అవగాహన పెంచుకొని తమ వృత్తి నైపుణ్యతలో పట్టు సాధించినప్పుడే ఏదైనా చేయగలుగుతామని నూతన ఒరవడిని సృష్టించవచ్చునని ఆయన అన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన కెమెరాలు ప్రదర్శన చేయడం జరుగుతుందని ,కస్టమర్స్ కు అద్భుతమైన సర్వీసు ఇవ్వవచ్చునని జిల్లా కార్యదర్శి నాగేశ్వరావు తో పాటు మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కార్యదర్శి రోజ్ వేణు తెలిపారు. మండలంలో ఉన్న ఫోటో గ్రాఫర్లందరూ ఫోటో ఎక్స్ ఫో లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చల్లా వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి రోజ్ వేణు,హబీబ్ బి.వి,కృష్ణ,వినోద్,రవి,వెంకట్, సలీం,రాంబాబులు,అశోక్, రత్నం,వంశీ,శ్రీను,పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## ఒక్కరోజు జ్వరం వచ్చి ఎల్కేజీ విద్యార్థి దీక్షిత్ మృతి



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

ఒకే ఒక్క రోజు జ్వరం వచ్చి ఎల్కేజీ విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రమైన తిరుమలాయపాలెంలో గొలుసు ఉమేష్ మెకానిక్ కుమారుడైన గొలుసు అక్షిత్ ఆరు సంవత్సరాలు ఎల్కేజీ చదువుకుంటున్నాడు సోమవారం ఉదయం వరకు పిల్లలతో కేరింతలు కొడుతూ ఆటలు ఆడుకున్న బాలుడు ఒక్కసారిగా జ్వరం వచ్చి ఫిట్స్ రావడంతో వెంటనే తల్లిదండ్రులు ఖమ్మం నగరంలోని రెండు ప్రైవేటు ఆసుపత్రిలో తీసుకువెళ్లి వైద్య చికిత్స చేయించగా బాబు ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉందని మెరుగైన వైద్యం కొరకు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు అక్కడ వైద్యులు దీక్షిత్ ను పరిశీలించి బాబు చనిపోయాడని తెలిపారు ఐదు రోజుల క్రితమే దీక్షిత్ కు ఐదవ సంవత్సరం బర్త్ వేడుకలు జరుపుకున్నారు అల్లరి ముద్దుగా ఆడుకుంటున్న బాలుడు దీక్షిత్ ఒక్కసారిగా జ్వరం తో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం...



కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్ ... మండలంలోని జుజ్జులరావు పేట గ్రామంలో మరణించిన నాలుగు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంచర్ల జీవన్ రెడ్డి గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన బొల్లం అవిలయ్య, దాట్ల పెద్ద గోపయ్య, దాట్ల పూజ, పడిశాల గురువయ్య కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా తన వంతు ఆర్థిక సాయం గా ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కనతాల నాగయ్య, పడిశాల మైసయ్య, శేఖర్ రెడ్డి, శ్రీరాములు నరేష్, నవీలే కొమరయ్య, కోలకొండ వెంకటేశ్వర్లు, జిల్లపల్లి ఉప్పయ్య, పడిశాల మైసయ్య, పడిశాల ఏడుకొండలు, వేముల కవి, మార్గం రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# అడవి మల్లెలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... సీఎంఆర్ఎఫ్ చెక్కులను అడవి మల్లెల గ్రామంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదేశాలతో పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామంలోని లబ్ధిదారులు బొడ్డు విజయ్ కుమారి, మాలావతి మంగమ్మ, సుగ్గల యుగంధర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో అందజేశారు. పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను ఎమ్మెల్యే రాగమయి దయానంద్ చొరవతో మంజూరు చేయించి లబ్ధిదారులకు అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి రాజా, పామర్తి అమర్నాథ్, కొల్లి ప్రసాద్, సేవ శేషగిరి రావు, కొల్లి శ్రీను, తెల్ల ఆనందరావు, గుంటూరు ప్రసాద్, పాదావత్ రాములు, జొన్నలగడ్డ చిన నరసింహారావు, ధరావత్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ లకు నివాళి



సూర్య మేజర్ న్యూస్... జూలై 23 చంద్రశేఖర్ ఆజాద్ బాలగంగాధర్ తిలక్ ల జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వారిద్దరికీ నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ చంద్రశేఖర్ ఆజాద్ ,బాలగంగాధర్ తిలక్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి వీరుల త్యాగం ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని అందులో చంద్రశేఖర్ ఆజాద్ యొక్క పోరాటం బాలగంగాధర్ తిలక్ సత్యాగ్రహం వీటిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని దేశభక్తి గీతలు అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి




ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ధర్నా నిర్వహించారు. స్థానిక. సిఐటియు కార్యాలయం నుండి ఎంఈఓ ఆఫీస్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం వినతి పత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి జయరాజుకు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం అవలంబించిన విధానాన్ని ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని అన్నారు. గత సమ్మె కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు నిర్దిష్టమైన వేతనం 10000 రూపాయలు ఇస్తామని,సంవత్సరానికి రెండు జతలచీరలు ఇస్తామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని అన్నారు. కోడిగుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని ప్రతినెల మొదటి వారంలోనే వేతనాలు పిల్లలకిస్తున్నటువంటి మెనూ బిల్లులు ఇస్తామని, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని, ఇచ్చినటువంటి హామీలను ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇంతవరకు నెరవేర్చలేదని, మధ్యాహ్న భోజన పథకాన్ని గత ప్రభుత్వం అక్షయపాత్రకు స్వచ్ఛంద సంస్థలకు అప్ప చెప్పటానికి గత ప్రభుత్వం చేసిందని, ఈ ప్రభుత్వం కూడా యోచిస్తుందని ఇది సరైన నిర్ణయం కాదని వెంటనే ఈ ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రతినెల బిల్లులు పిల్లల మెనూ చార్జీలు వేతనాలు చెల్లించకపోతే ఆగస్టు 15 నుండి సమ్మెలోకి వెళ్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులకు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు సంక్షేమ బడ్జెట్..

## -బీజేపీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు



ఖమ్మం, జూలై 23సూర్య మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ సబ్బండ వర్గాలకు సంక్షేమ బడ్జెట్ అని బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి అందరి మన్ననలూ అందుకుం టున్నారని వినోద్‌రావు అన్నారు. ఈ బడ్జెట్ లో కీలక రంగాలన్నిటికీ పెద్దపీట వేశారని, ముఖ్యంగా యువత కు స్కిల్ డెవలపెంట్, ఉద్యోగ అవకాశాలు పెంచటం, వ్యవసాయానికి పెద్ద పీట వెయ్యడం, వచ్చే 2 సంవత్స రాలలో కోటి మంది రైతులు సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, 10000 బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్స్ నెలకోల్పోడానికి చర్యలు, టూరిజం, మౌళిక సదుపాయాలు కల్పన, స్థానిక పరిశ్రమలు, తయారీ రంగం అభివృద్ధి కి ఈ బడ్జెట్ ద్వారా చర్యలు తీసుకున్నారని అన్నారు. చిన్న తరహా వ్యాపారానికి రుణ సౌకర్యాలు పెంపు ఇవన్నీ దేశ ప్రజల సమగ్ర అభివృద్ధి కి దోహదం చేస్తుందని, వినోద్ రావు అన్నారు. తాను మెదక్ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఛైర్మన్ గా ఉన్నపుడు రైతులకు బయో ఇన్పుట్స్ అందజేసిన ఫలితాలను ప్రత్యక్షంగా పరిశీలించి పంచాయతీల వారీగా బయో ఇన్పుట్స్ రైతులకు అందజేసే చర్యలను బడ్జెట్ లో తీసుకొన్నందుకు నిర్మల సీతారామన్ కు బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానంగా కేంద్ర బడ్జెట్ ప్రగతిదాయకంగా, దీర్ఘకాలిక దృష్టితో రూపొందిందని ఆయన ప్రశంసించారు. రాబోయే మూడు దశాబ్దాలకు ఈ బడ్జెట్ రోడ్‌మ్యాప్ అందించిందని బీజేపీ నేత తాండ్ర వినోద్‌రావు అన్నారు. కీలకమైన ఉపాధి కల్పనపై బడ్జెట్ ప్రత్యేకంగా దృష్టిసారించడం అభినందనీ యమని తాండ్ర వ్యాఖ్యానించారు. భారతదేశంలోని సహజ పరిస్థి తులకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారని కీర్తించారు. టూరిజం, ఎంఎస్ఎంఈ, స్టార్టప్‌లు, స్పేస్ వంటి భిన్న రంగాల ద్వారా ఉద్యోగాలను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించారని ఇది నిజంగా అభినందించ దగిన బడ్జెట్ అని హర్షం వెలిబుచ్చారు. నగరీకరణ, నూతన పారిశ్రామిక కారిడార్‌లు, గ్రోత్ సెంటర్లు వృద్ధికి కీలకంగా మారతాయని తాండ్ర వినోద్‌రావు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతికి రూ. 17,500 వరకూ పన్ను ఆదా అవడం స్వాగతించదగిన పరిణామమని పేర్కొన్నారు. దేశం అన్ని విధాలుగా వృద్ధి చెందితే పేద, మధ్యతరగతి వృద్ధి చెందుతుందని, దేశం ఎదిగితే మధ్యతరగతి కూడా ఎదుగుతుందని తాండ్ర పేర్కొ న్నారు. అందుకే ఈ బడ్జెట్ ద్వారా దేశ వృద్ధికి ఊతమిస్తూ మధ్య తరగతికి ప్రయోజనం అందించే ప్రయత్నం జరిగిందని వివరించారు.

# షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి - సీపీఐ(ఎం)

## -బ్యాంకు అధికారులకు సీపీఐ(ఎం) వినతి



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ కారేపల్లి జూలై 23)కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లు రైతులందరికి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతు ు మంగళవారం బ్యాంకు అధికారులకు వినతిపత్రం అందజేశారు. పట్టాపాస్ బుక్ లేవని, పీఎం కిసాన్ డాటా ఆధారంగా అంటూ రుణమాఫీలో కోతలు పెట్టటాన్ని రైతులు నిరసించారు. రైతుల ఆవేదనను బ్యాంకు ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పి షరతులు పేరుతో లబ్ధిదారుల కోత విధించటం సరికాదన్నారు. మ్యానువల్ పహణీలపై రుణాలు తీసుకోని వాటిని రెన్యూవల్ చేసుకుంటూ వస్తున్నారని వారికి అన్యాయం చేయటం మంచిదికా దన్నారు. కారేపల్లి సొసైటీలో 961 మంది రైతులు పట్టా పాస్ బుక్ లేకుండా ఉన్నారని వారికి 3.18 లక్షలు మాఫీ కావల్సి ఉందన్నారు. 2011 సంవత్సరం నుండి జూన్ 30 2024 వరకు రైతు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. భూమి పట్టాతో సంబంధం లేకుండా మాఫీ చేయాలని లేకుండా రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్ర మంలో మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, ముక్కా సీతారాములు,రేగళ్ల మంగయ్య, కల్తీ భద్రయ్య, దాసరి మల్లయ్య, కరకపల్లి రాయమల్లు, మాలోత్ బాలు, బి.రాంబాబు, వాంకుడోత వీరన్న, సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

# క్వారీ లీజు పొందుటకు ప్రజాభిప్రాయ సేకరణ సభ

**-సభలో అదనపు కలెక్టర్,పోల్యూష‌న్ కంట్రోల్ బోర్డు ఈఈ**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండలం సుబ్లేడులో క్వారీ లీస్ పొందుటకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బి,వీరందర్ ప్రజాభిప్రాయ సేకరణ సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వీరు ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఎల్లారెడ్డి సర్వేనెంబర్లు 182, 183, 184, 186,లో గల విస్తీర్ణం 12,20 ఎకరాలు గత కొన్ని ఏండ్లుగా సుబ్లేడు గ్రామ శివారులో గ్రానైట్ కోరి నిర్వహిస్తున్నారు. లీజు కాలపరిమితి పూర్తి అవ్వడంతో తిరిగి లీజు పొందుటకు ప్రజాభిప్రాయ సేకరణ దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశం ఏర్పాటు చేసినారు.మాజీ సర్పంచ్ పోలిపొంగు సంజీవయ్య మాట్లాడుతూ మా భూమి సర్వే నెంబర్లు242 లో 0.20 కుంటల భూమి వారి కోరిలో కలిసిందని, వారు అట్టి భూమిని ఉపయోగించుకోవడానికి వీల్లేదని చెప్పారు.ఈసమావేశంలో తహాశీల్దారు పీవీ రామకృష్ణ,ఎస్సై గిరిధర్రెడ్డి,రైతులు,ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# నీటిని నిల్వ ఉంచకండి, దోమ కాటుకు గురి కాకండి

**-యం పీ డీ ఓ, చంద్రశేఖర్, యం పీ టీ సీ సభ్యులు కొండూరి వెల్లడి**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ 23**
గత పది రోజులుగా విపరీతమైన వర్షాల వల్ల ప్రజలు దోమలు, ఈగలు, ల రోగాల బారి న పడకుండా పట్టణం లో శాంతినగర్ లోని ఈగల ,దోమల నివారణ కు మండల యం పీ డీ ఓ అధికారి చంద్రశేఖర్, స్తానిక యం పీ టీ సీ సభ్యులు కొండూరి కిరణ్ కుమార్ లు శాంతి నగర్ విధుల్లో మేజర్ గ్రామ పంచాయితీ సిబ్బంది తో మురుగు కాలువలు టైర్లు, వంట పాత్రల్లో నీటిని నిల్వ ఉంచకూడదని, వారు ప్రజలకు తెలియ పరుస్తూ, కాలువల్లో కిమోపాస్ అనే ద్రవాన్ని స్ప్రే చేస్తూ వున్నారు.దీనివల్ల దోమలు గ్రుడ్డు పెట్టకుండా చనిపోవడానికి వారు ఈ విధమైన స్ప్రే చేస్తున్నారని వారు తెలిపారు. ఈ దోమ కాటువలన డెంగ్యూ, మలేరియా, వైరస్ లాంటి వ్యాదులు వస్తాయని, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యం పీ డీ ఓ అధికారి, చంద్రశేఖర్, స్తానిక యం పీ టీ సీ సభ్యులు కొండూరి కిరణ్ కుమార్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సూరయ్య బంజర్ తండాలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండ గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలు మేరుకు సూరయ్య బంజర్ తండా గ్రామపంచాయతీలో సీఎంఆర్ ఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో కేలోత్ సురేష్, ఇస్లావత్ చంద్రు, వాంకుడోతు సూర్య, వాంకుడోతు రమేష కెలోతు వెంకటేశ్వరరావు, గుగులోతు రాంసింగ్, జి.తావిరియా ఆంజనేయులు, కెలోతు చిన్ని, వాంకుడోత్ రాములు, వాంకుడోతు లాలు, బుక్య శ్రీను, శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు......

# 59 సం: లోపు వారికి రైతు బీమా అర్హత

**-ఆగస్టు రెండు లోపు రైతు బీమా నామిని మార్పు**
**-ఏడిఏ వి. నరసింహారావు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
రైతు బీమా, రుణమాఫీ, పంట నమోదు పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ఏఈఓ లతో మంగళవారం పెనుబల్లి రైతు వేదిక నందు సత్తుపల్లి ఏ డి ఏ వి నరసింహారావు రివ్యూ సమావేశం నిర్వహించి వారికి వివరించారు. ప్రమాదంలో మృతి చెందిన, అనారోగ్యంతో మృతి చెందిన 59 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి రైతు కుటుంబ సభ్యులకు రైతు బీమా పథకం వర్తిస్తుందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా ఏడిఏ నరసింహారావు మాట్లాడుతూ..రైతు బీమా పథకం కోసం గతంలో ఆన్లైన్ చేసిన రైతులు కాకుండా ఈ సంవత్సరం జూన్ 28 లోపు కొత్త పాసుపుస్తకాలు వచ్చియుండి ఆగస్టు 14 -1965 నుండి 2006 మధ్యకాలంలో పుట్టిన రైతులు 59 సంవత్సరాలు రైతు బీమా పథకం అర్హత ఉంటుందని తెలిపారు. ప్రమాదం లేదా సాధారణ మరణం సంభవించిన రైతు కుటుంబ నామినీకి రూ.5 లక్షలు భీమా సొమ్ము వస్తుందని తెలిపారు. నామిని పేరును మార్చుకోవాలి అనుకున్నవారు ఆగస్టు 2 తేదీ లోపు కొత్త నామినీకి సంబంధించిన ఆధార్ కార్డు, కొత్త పాస్ పుస్తకం , రైతు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను కలిసి ఇన్సూరెన్స్ చేయించుకోవా లని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం ఏ డి ఏ నరసింహారావు కోరారు.

# రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి

**-వ్యవసాయ అధికారి దేశబోయిన అరుణకుమారి**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
బీమా పథకము 2024-2025,7వ ఆర్థిక సంవత్సరం కొత్త పట్టాదారు పాసుపుస్తకం 28-6-2023 వరకు వచ్చిన వారు, ఇంతవరకు కూడా రైతు బీమా చేసుకోకపోయినా రైతులు మాత్రమే రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి దేశబోయిన అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకొత్తగా పాస్ బుక్కు వచ్చిన రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి కోరారు.గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు మరల చేసుకోవలసిన అవసరం లేదని వెల్లడించారు.రైతులు తీసుకురావాల్సిన పత్రాలు 1,దరఖాస్తు ఫారం 2,రైతు పట్టాదారు పాసు పుస్తకం లేదా ఎమ్మార్వో తో డిజిటల్ సంతకమైన డిఎస్ పేపర్.3, రైతు ఆధార్ కార్డు 4, నామిని ఆధార్ కార్డు నామినీ మైనర్ అయితే అపాయింటి మేజర్ అయి ఉండాలి వీరిద్దరిది ఆధార్ కార్డు జిరాక్సులు ఏఈఓ సమక్షంలో దరఖాస్తు మీద సంతకం చేసి ఇవ్వాలని తెలిపారు.14-8-1965 నుండి 14-8- 2006 సంవత్సరం మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు బీమా కి అర్హులు.ఈ విధంగా రైతులు ఏ గ్రామానికి సంబంధించిన రైతులు ఆ క్లస్టర్ యొక్క రైతు వేదికలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.మంద్రాజుపల్లి లోని రైతు పొలంలో వరిని నేరుగా వెదజల్లే పద్ధతిలో పాల్గొని రైతులు వరి నేరుగా విత్తుకోవడం వలన రైతులకు నాటుకూలి ఖర్చు తగ్గించుకోవచ్చని,10 నుంచి 12 కిలోల విత్తనం ఎకరం పొలానికి సరిపోతుందని తెలియజేశారు. కలుపు మందులు సకాలంలో వాడి అధిక దిగుబడులు సాధించవచ్చని,పంట కూడా కోతకు త్వరగా వస్తుందని తెలిపారు. వీరితోపాటు ఏఈఓ.బి. అవినాష్ ఉన్నారు.

# దివ్యాంగులను కించపరిచిన ఐఏఎస్ స్మిత సబర్వాల్

**- బహిరంగ క్షమాపణలు చెప్పాలి- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ**



**కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) -**
వికలాంగుల కమ్యూనిటీని కించపరిచిన ఐఏఎస్ స్మిత సబర్వాల్ వారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని సిపిఐ ఎంఎఫ్ఐడబ్ల్యు మహిళా సమైక్య డిమాండ్ చేశారు. అంగవైకల్యం వారి శరీరానికే గాని మనసుకు కాదని, అన్ని అవయవాలు సరిగా ఉన్న మనకంటే వారే శక్తివంతులు రెండు కాళ్లు లేకపోయినా, రెండు చేతులు లేకపోయినా, వివిధ రంగాలలో, ఐఏఎస్ ఆఫీసర్లుగా పైలెట్లుగా రాణిస్తున్నారని తెలిపారు. స్మిత సబర్వాల్ మీరు ఏ ఉద్దేశంతో వారిని అన్నారో కానీ అంగవైకల్యంతో ఉన్న ప్రతిఒక్కరు కూడా వారి వారి ఉద్యోగాలు శక్తివంతంగా చేసుకోగలుగుతున్నారు. అంగవైకల్యాలను బట్టి ప్రభుత్వం వారికి వారి ఉద్యోగాలు కేటాయిస్తున్నారు. కానిస్టేబుల్ గా, ఎస్సై, సీఐలుగా పరుగులు పెట్టే ఉద్యోగం కాదు కదా ఐఏఎస్ ఉద్యోగలు, మీరు ఏసి రూముల్లో కూర్చుని ఎలా చేస్తున్నారో వారు కూడా అలాగే చేస్తారని పేర్కొన్నారు. సీనియర్ ఆఫీసర్గా వారి బాధలు అర్థం చేసుకొని వికలాంగుల కోట పెంచడానికి సహకరించవలసిన మీరే వారిని బాధపట్టే ట్విట్టు పెట్టడం సరికాదన్నారు. ఎవరికీ ఏ పోస్టులు ఇవ్వాలో రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుసు, మీకు సంబంధంలేని విషయాలలో జోక్యం చేసుకొని వారిని కించపరిచే విధంగా వారి మనోభావాలు దెబ్బతీసినందుకు వారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# కొమరం భీమ్ విగ్రహావిష్కరణ పనులను పర్యవేక్షించిన ఆదివాసి సంఘ నాయకులు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-**
పాల్వంచ మండలం కిన్నెరసాని గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గోండు బెబ్బులి కొమరం భీమ్ విగ్రహావిష్కరణ నిర్మాణ పనులను రాష్ట్ర జేఏసీ ఆదివాసి సంఘ నాయకులు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ఆదివాసి సంఘ నాయకులు సోయం సత్యనారాయణ, అరేం ప్రశాంత్,కుర్సం రమేష్ దొర,శెట్టీపల్లీ వెంకట్ దొర స్థానిక ఆదివాసి సంఘ నాయకులు వజ్జ విజయ్, వజ్జ భార్గవ్, వజ్జలక్ష్మణ్, కల్తీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే పెద్దపీట...

**- తెలంగాణకు మాత్రం కేటాయింపు శూన్యం**

**- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**




**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) -**

కేంద్ర బడ్జెట్‌లో రూ. 48,21,000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని, బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానేనని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీలపైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారని, అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశారని అయినా పట్టించుకోలేదన్నారు. ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదని, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదన్నారు. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలని, 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, బీహార్‌కు దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. పార్లమెంట్లో కూర్చున్న బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్లో మాట్లాడలేదన్నారు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళని, 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుండు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారన్నారు.

# ఉద్యమకారుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కృష్ణారెడ్డి

**- ఉద్యమకారులకు ఎల్లవేళలా అండగా ఉంటా**

**- మండలం ఉన్న సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు**

**- జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి**





**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) -**

తెలంగాణ ఉద్యమ కారుడి కుటుంబానికి జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు అంకిరెడ్డి కృష్ణారెడ్డి అండగా నిలిచారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన తెలంగాణ ఉద్యమ కారుడు పాలడుగు తిరుపతి కుటుంబ సభ్యులను మంగళవారం కృష్ణారెడ్డి పరామర్శించారు. ముందుగా తిరుపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. తెలంగాణ ఉద్యమ కారుల పోరాట ఫలితమే స్వరాష్ట్ర కల నెరవేరిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు ప్రతి ఇంటికి చేరేలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మండలంలో ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టి తీసుకొస్తే ఎమ్మెల్యే, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, నున్న వెంకటేశ్వర్లు, నన్నక, సంపత్, మండల సేవాదళ్ అధ్యక్షులు బుంగ శ్రీను, బడుగు కృష్ణవేణి, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చాపలమడుగు రాములు, పట్టీలు శ్రీరంగం నాగభూషణం, బడుగు శంకర్, కుక్కమూడి తిరు పతి, కడియాల పుల్లయ్య, భోగి సైదయ్య, చిన్నబ్బాయి, వేముల కోటి, కళ్యాణపు శంకర్, మెకానిక్ చారి, నాగుల్ మీర, బడుగు వెంకటేశ్వర్లు, బడుగు రాములు, మనోహర్, చుక్కయ్య, రామారావు, పాల్గొన్నారు.

# దివ్యాంగులు సాధించిన విజయాలు కళ్ళతో చూడలేని స్మిత సబర్వాల్

**- వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం కేసు నమోదు చేయాలి**

**- టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, వీజేఏసీ చైర్మన్ గుండపునేని**

**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -**

దివ్యాంగులు సాధించిన విజయాలు కళ్ళతో చూడలేని స్మిత సబర్వాల్ ఐఏఎస్ తీరును నిరసిస్తూ మంగళవారం స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కళ్లకు గంతలు కట్టుకొని తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల (టివిపిఎస్) సభ్యులు మంగళవారం నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, వీజేఏసీ చైర్మన్ సతీష్ గుండపునేని మాట్లాడుతూ, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని, వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్లో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించడం ఆమె అవివేకనికి నిదర్శనమన్నారు.. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్ట్ తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారని ప్రశ్నించారు. ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదని, వికలాంగుల మనోభావాలు దెబ్బతినెలా ప్రవర్తించిన స్మిత సభర్వాల్ వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులుగా ఉన్నప్పటికీ అనేకమంది తమ ప్రతిభతో ఐఏఎస్ ఆఫీసర్లుగా, సుప్రీంకోర్ట, జడ్జిలుగా గొప్ప శాస్త్రవేత్తలుగా సేవలందించిన వారి విజయాలు చూడలేని స్మితా సబర్వాల పెద్ద వికలాంగురాలని, ప్రతిభ గుర్తించలేని ఆమె అహంకార పూరితంగా ట్విట్టర్‌లో పోస్ట్‌కు పెద్దఎత్తున వ్యతిరేకతవస్తున్న ఇంత మటుకు దివ్యంగులకు క్షమాపణ చెప్పకపోవడం ఆమె అహంకారానికి అద్దం పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆమెపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆమె ప్రకటన వికలాంగుల హక్కుల చట్టం, 2016 యొక్క మార్గదర్శక సూత్రాలైన



సమానత్వం, వివక్షకు వ్యతిరేకంగా ఉందన్నారు. వికలాంగులను కించపరిచే విదంగా పోస్ట్ చేసిన ఐఏఎస్ స్మిత సభర్వాల్‌పై చర్య తీసుకోవాలన్నారు. లేనిపక్షాన ఆందోళన మరింత ఉధృతం చేస్తామని దివ్యంగులను కించపరిచిన చులకనగా చూసిన వారు ఎంత పెద్ద వారైనా క్షమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్‌మక్కట్, మాదిగ జేఏసీ అధ్యక్షులు జోగారావు, బిజెపి జిల్లా కన్వీనర్ కాటి నాగేశ్వరరావు, సంఘ ఉపాధ్యక్షులు ఖాదర్‌బాబా, ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్ మహిళా సభ్యురాలు శైలజ, కళా బాబురెడ్డి, సురేష్, సాయిబాబా, శ్రీను, గట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఊసే ఎత్తని కేంద్ర బడ్జెట్

**- దక్షిణ అయోధ్య భద్రాద్రిపై మోడీ ప్రభుత్వం వివక్ష**

**- ఎన్డీఏ ప్రభుత్వాన్ని కాపాడుకునే విధంగా బడ్జెట్ కేటాయింపులు**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) -**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2024 2025 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం పేరు కూడా ప్రస్తావించలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సాయం గురించి రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కేటాయిస్తున్న బడ్జెట్ గురించి ఎక్కడ ప్రస్తావించలేదని యూనియన్ బడ్జెట్ అంటే దేశంలోనీ అన్ని రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొని పెట్టాల్సిన బడ్జెట్ అని, కానీ నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్డీఏ ప్రభుత్వాన్ని కాపాడుకునే బడ్జెట్ గా ఉందని ఆయన విమర్శించారు. బడ్జెట్లో పదేపదే బీహార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రస్తావన తప్ప మిగతా రాష్ట్రాల ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపులో అన్యాయం జరిగిందని విమర్శించారు. రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు నిర్మాణానికి కూడా కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆరోపించారు. విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన హామీల గురించి పట్టించుకోలేదని దుయ్యబట్టారు. కాజీపేట రైల్వే కోచ్, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి బడ్జెట్లో ప్రస్తావనలేదని అలాగే దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం అభివృద్ధికి కూడా కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. రాముని పట్ల బీజేపీకి ఉన్న ప్రేమ ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. గతంలో తమ ప్రభుత్వమే అధికారంలో ఉందని ఏటాకోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు అనేది వివరణ ఇవ్వకుండా మళ్లీ తిరిగి బడ్జెట్లో అదే పల్లకి ఎత్తుకున్నారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తుంటే ఈ రాష్ట్రం నుండి గెలిచిన బిజెపి ఎంపీలు మాట్లాడకపోవడం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాకపోవడం వారి చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ ప్రజల ఓట్ల ద్వారా పార్లమెంట్లో అడుగుపెట్టిన బిజెపి ఎంపీలు తమ సొంత ప్రభుత్వాన్ని నిలదీసి రాష్ట్రానికి నిధులు తేవాల్సిన బాధ్యత వారిపై ఉందని లేదంటే ప్రజాగ్రహానికి గురి కావలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.